Published from Kadapa RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ధ్వజారోహణంతో శ్రీ సౌమ్యనాథస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కడప KADAPA | సంపుటి:01 | సంచిక:212 | ఆదివారం | జులై 06, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.212 | Sunday | 06 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు... సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్




**సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం**
**రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం**
**హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్**
**నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే**
**నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి**
**గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథా రిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకు న్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.

**ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ విజయానంద్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4 , తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది.రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ , మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు కూడా ఆమోదం లభించింది. అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు సైతం అథారిటీ ఆమోదం తెలిపింది.మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం ఇచ్చారు.**




అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు.కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావే శంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఇంకా 40 సంవత్సరాలు జీవించాలని నేను ఆశిస్తున్నా: దలైలామా

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఇటీవల ప్రకటన రాగా, ఇప్పుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు తాను మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశిస్తున్నట్లు శనివారం చెప్పారు. ఆదివారం తన 90వ పుట్టిన రోజును దలైలామా జరుపుకోనున్నారు. అయితే తాజాగా ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. ఆ సమయంలో తన మనసులో మాటను బయటపెట్టారు దలైలామా. తనకు అవలోకితేశ్వరుడి ఆశీస్సులు ఉన్నాయని, తనకు అందుకు సంబంధించిన స్పష్టమైన సంకేతాలు, సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. 14వ దలైలామా 90వ పుట్టిన రోజును పురస్కరించుకుని, ప్రవాస టిబెటన్ ప్రభుత్వం వారం రోజులపాటు వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది.

మిగతా 2లో



## 'కలిసి ముందుకు సాగేందుకే చేతులు కలిపాం'

### మహా రాజకీయాల్లో కీలక పరిణామం..
### 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై థాక్రే సోదరులు


మహారాష్ట్ర:మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు (ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే) మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే , మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు.

మిగతా 2లో

## పని గంటలలో తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

**ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరించిన ప్రభుత్వం**
**రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు**
**వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని ఉత్తర్వులు**






ప్రజాభూమిప్రతినిధి, హైదరాబాద్:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య కేంద్రాలలో పనిచేసే ఉద్యోగుల పని వేళల పరిమితిని సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిచ్చింది. అయితే, వారంలో పని వేళలు 48 గంటలకు మించరాదని స్పష్టం చేసింది.పరిమితి దాటితే మాత్రం ఓటీ వేతనం చెల్లించాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. రోజులో ఆరు గంటల పనివేళల్లో కనీసం అరగంట విరామం ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. విరామంతో కలిపి రోజుకు 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలను సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

2

## ట్రంప్‌కి మోడీ తలొగ్గుతారు : రాహుల్



## సుపరిపాలనలో తొలి అడుగు...
## ధర్మవరంలో అప్పలరాజును పరామర్శించిన హోంమంత్రి అనిత

**అనకాపల్లి జిల్లా ధర్మవరంలో హోంమంత్రి వంగలపూడి అనిత పర్యటన**
**ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన పల్లా అప్పలరాజు**
**ధైర్యం చెప్పిన అనిత**
**15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభమని వెల్లడి**
**పాయకరావుపేటలో స్టీల్ ప్లాంట్, టాయ్ పరిశ్రమలు రానున్నాయని ప్రకటన**

2



## రాష్ట్రంలో టీడీపీ సైకో బ్యాచ్ రెచ్చిపోతోంది

**-కూటమి నేతల ఉన్మాదంతో రాష్ట్రం రక్తమోడుతోంది**
**-మన్నవ సర్పంచ్ నాగమల్లేశ్వర రావు పై దాడి దీనికి నిదర్శనం**
**-మన్నవ గ్రామంలో వైయస్ఆర్‌సీపీ బలాన్ని జీర్ణించుకోలేకపోయారు**
**-వైయస్సార్సీపీకి పట్టున్న గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తున్నారు**
**-దాడులు, దౌర్జన్యాలతో పాలన సాగిస్తున్నారు**
**-జనసేనను పవన్ అద్దెకిచ్చే టెంట్‌హౌస్‌లా మార్చేశాడు**
**-వైయస్ జగన్ గురించి మాట్లాడే స్థాయి పవన్‌కు లేదు:**
**మండిపడ్డ మాజీ మంత్రి పేర్ని వెకంట్రామయ్య (నాని)**

2



ప్రజాభూమి

## ట్రంప్‌కి మోడీ తలొగ్గుతారు : రాహుల్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి భారత ప్రధాని మోడీ తలొగ్గుతారు అని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి అమెరికా అధ్యక్షుడు జూలై 9 వరకు గడువు విధించారు. ఈ గడువు సమీపిస్తున్న క్రమంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదిరిన తర్వాతే.. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా భారత్ దాన్ని అంగీకరిస్తుందని కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. పీయుష్ గోయల్ వ్యాఖ్యలపై శనివారం కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ స్పందించారు. 'ఈ సమయంలో నేను చెబుతున్న మాటలను గుర్తుంచుకోండి..! కచ్చితంగా ట్రంప్ పెట్టిన సుంకాల గడువుకు మోడీ వినయంగా తలొగ్గుతాడు' అని రాహుల్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు పెహల్గామ్ దాడిపై ట్రంప్ జోక్యంపై కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించిన సంగతి తెలిసిందే.కాగా, శుక్రవారం అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం గురించి మీడియా ప్రతినిధులు పీయుష్ గోయల్‌ని ప్రశ్నించినప్పుడు.. ఆయన రెండు వైపులా ప్రయోజనం పొంది, విన్ – విన్ (గెలుపు- గెలుపు) ఒప్పందాన్ని కలిగి ఉన్నప్పుడు మాత్రమే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు సాధ్యమవుతాయి. జాతీయ ప్రయోజ నాలే ఎప్పుడూ సుప్రీం. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఒక ఒప్పందం కుదుర్చుకుంటే.. భారత్ ఎల్లప్పుడూ అభివృద్ధి చెందిన దేశాలతో వ్యవహరించడానికి సిద్ధంగా ఉంటుంది' అని అన్నారు.

# సంపాదకీయం

## పవన్ రాజకీయ వ్యూహాలు వైసీపీకి అర్థం కావడం లేదా ?



వైసీపీది పదిహేనేళ్ల రాజకీయ అనుభవం. అందులో ఉన్న వారు సీనియర్ నేతలు కూడా. కానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యూహాలు వ్యాఖ్యలు మాత్రం వైసీపీ అర్థం చేసుకోలేకపోతోంది. తాజాగా ప్రకాశం జిల్లాలో జరిగిన సభలో పవన్ కూటమి మరో పదిహేనేళ్ల పాటు కొనసాగితీరుతుందని గట్టిగా చెప్పాలి. దాని అవసరం ఏమిటో కూడా చెప్పారు. ఆయన కూటమిలోని పార్టీలకు చెబుతూనే జనాలకు కూడా చెప్పాల్సింది చెబుతున్నారు ఏపీ గాడిలో పడాలి అంటే అనుభవం విశేషంగా ఉన్న చంద్రబాబు నాయకత్వం అవసరం అన్నారు. బాబు కాబట్టి ఏపీ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నారు అని పవన్ పేర్కొనడం విశేషం. ఇక తన గురించి చెబుతూ తనకు పోరాడే తత్వం ఉందని చెప్పుకున్నారు. తాను ఎందాకైనా అని పోరాడగలను అని ఆయన చెప్పారు. అయితే తనకు పాలనానుభవం లేదని అందుకే బాబు సీఎం గా ఉండాలని అన్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీలో కూటమితో జత కట్టడం వల్లనే పెద్ద ఎత్తున సహకారం లభిస్తోందని వివ రించారు. ఇలా అందరూ కలిస్తేనే ఏపీలో అభివృద్ధి సాగుతోందని అన్నారు. ఈ విషయంలో ఒకరు ఎక్కువ అని ఒకరు తక్కువ అని లేదని పవన్ క్లారిటీ ఇచ్చారు. అంతా కలసి ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. దీనిని బట్టి ఆయన 2029లో కూడా కూటమిగానే తాము అంతా కలసి వస్తామని చెప్పాల్సింది చెప్పేశారు. మీరు అధికారంలోకి ఎలా వస్తారు అని వైసీపీ మీద ఆయన ఎదురు దాడి చేశారు.

ఎట్టి పరిస్థితిలలో వైసీపీని అధికారంలోకి రానీయమని పవన్ మరోసారి స్పష్టం చేయడం విశేషం. ఏపీకి కూటమి ప్రభుత్వం పాలన అవసరం అని ఆయన అంటు న్నారు. అయితే పవన్ ఈ ప్రకటనల వెనక బహుముఖ వ్యూహాలు ఉన్నా యని అంటున్నారు. మొదటిది చూస్తే కూటమిలోని పార్టీలు మరింత ఐక్యంగా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం. ఇక పై స్థాయిలో ఆ ఐక్యత ఉన్నా గ్రౌండ్ లెవెల్ లో లుకలుకలు ఉన్నాయి. అందువల్ల అంతా సర్దుకుని ఒకే మాట మీద నిలబడాలని పవన్ గట్టిగా కోరుకుంటున్నారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే వైసీపీకి ఇది గట్టి హెచ్చరికగా ఉందని అంటున్నారు. కూటమి పార్టీలు చీలితే 2019 ఎన్నికల్లో మాదిరిగా తాము లబ్ధి పొందుతామని వైసీపీ భావిస్తోంది కానీ అలాంటిది ఏదీ జరగదని మరో మూడు ఎన్నికల వరకూ కూటమే అధికారంలో ఉంటుందని వైసీపీది అత్యాశ అని చెప్పడమే పవన్ వ్యాఖ్యల వెనక ఉన్న వ్యూహమని అంటున్నారు.అంతే కాదు జనాలకు కూడా ఆయన మెల్లగా మెసేజ్ పంపిస్తున్నారు. ఏపీ బాగుపడాలీ అంటే కూటమికే మరిన్ని చాన్సులు అధికారం ఇవ్వాలన్నది పవన్ పిలుపుగా ఉందని చెబుతున్నారు. అభివృద్ధి మధ్యలో ఆగిపోరాదని ఏపీ విభజన గాయాలతో పాటు వైసీపీ అయిదేళ్ళ పాలనలో తీవ్రంగా దెబ్బ తిని ఉందని అందువల్ల ప్రస్తుతం అయిదేళ్లలో అన్నీ జరగవని ఏపీ ఒక షేపునకూ రూపునకూ రావాలీ అంటే జనాలు అనుభవం ఉన్న చంద్రబాబుని అలాగే పోరాట పటిమ ఉన్న తనను సహకారం అందించే బీజేపీని దీవించాలని కోరుతున్నారు. ఇలా పవన్ ప్రతీ సభలో మేమే మళ్ళీ వస్తాం, ఏపీలో అభివృద్ధి జరుగుతోంది, పాలన గాడిన పడింది అని చెబుతున్నది అంతా జనాలకు సందేశం ఇచ్చేందుకే అంటున్నారు. అయితే వైసీపీ మాత్రం ఈ విషయంలో పవన్ ని విమర్శించేందుకే చూస్తోంది. వైసీపీని రానీయం అనే కంటే బాబు పల్లకీ మోస్తాను అని పవన్ చెప్పుకోవడం బెటర్ అని మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు అంటున్నారు. ఏపీలో పాలన ఏమి బాగుందో పవన్ చెప్పాలని కూడా నిలదీస్తున్నారు. మీరంతా కలసి వచ్చినా జనాలు ఓడిస్తారు అని ఆయన చెబుతున్నారు. అయితే పవన్ చెబుతున్న దాంట్లో అభివృద్ధి కోణం జనానికి కనెక్ట్ అయ్యేలా ఉంది. మరి అలాంటి అభివృద్ధి అజెండాతో వైసీపీ కూడా వచ్చి మేము కూడా డెవలప్మెంట్‌ని కంటిన్యూ చేస్తామని కొత్తగా మరిన్ని ప్రాజెక్టులు టేకప్ చేస్తామని చెప్పాల్సి ఉందని అంటున్నారు. అలా జనాలను కన్విన్స్ చేయకుండా పవన్ మీద విమర్శలు చేస్తే ఉత్త రాజకీయ ప్రకటనలుగానే మిగిలిపోతాయని అంటున్నారు. అంతే కాదు, అటు చంద్రబాబు చెప్పినా పవన్ చెప్పినా ఏపీ గాడిన పడింది అని అంటున్నారు. మరి అయిదేళ్ళలో మేము చేసిన అభివృద్ధి ఇది అని జగన్ కానీ వైసీపీ నేతలు కానీ ఇప్పటికీ పెట్టుకోకపోవడం కూడా ఆ పార్టీకి ఒక లోటుగా చెబుతున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు... ధర్మవరంలో అప్పలరాజును పరామర్శించిన హోంమంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,ధర్మవరం

హోంమంత్రి అనిత అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పల్లా అప్పలరాజును పరామర్శించి ధైర్యం చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ సీనియర్ నేత కలిగట్ల సూర్యనారాయణను కూడా అనిత పరామర్శించారు. అంతకుముందు, ఆమె గ్రామంలోని శ్రీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక, 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ.. తాను ఎన్నికల కోసం రాలేదని, ప్రజల బాగోగులు తెలుసుకునేందుకు వచ్చానని స్పష్టం చేశారు. ధర్మవరం గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని



హామీ ఇచ్చారు.గత ఐదేళ్ల పాలనలో గ్రామాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి విమర్శించారు. సర్పంచ్‌లకు కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనేందుకు కూడా నిధులు లేని దుస్థితి ఉండేదని అన్నారు. నాడు-నేడు పేరుతో నిధులు దుర్వినియోగం చేశారని, ఎన్నో పాఠశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆరోపించారు.

రాష్ట్రంలో గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నామని, ఇందుకోసం 'ఈగల్' అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని హోంమంత్రి తెలిపారు. గంజాయి కేసుల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభిస్తున్నామని అనిత వెల్లడించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో త్వరలోనే స్టీల్ ప్లాంట్, టాయ్ పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, తద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆమె ప్రకటించారు.

## రాష్ట్రంలో టీడీపీ సైకో బ్యాచ్ రెచ్చిపోతోంది

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న చంద్రబాబు, లోకేష్‌ల అండతో రాష్ట్రంలో టీడీపీ సైకో బ్యాచ్ రెచ్చిపోతోందని, అరాచకం సృష్టిస్తోందని మాజీ మంత్రి, వైయస్‌ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తాజాగా గుంటూరుజిల్లా మన్నవ గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వర రావు పై పట్టపగలు నడిరోడ్డుపై టీడీపీ గుండాలు అత్యంత కిరాతకంగా చేసిన దాడిని చూసి మొత్తం రాష్ట్రం అంతా ఉలిక్కిపడిందని అన్నారు. అధికార మదంతో, కన్నూమిన్నూ కానకుండా తెలుగుదేశం ఉన్మాదులు రక్తపాతం సృష్టిస్తుంటే, కూటమి నేతలు వారిని ప్రోత్సహిస్తూ ఈ రాష్ట్రాన్ని నరకాసుర రాజ్యంగా మారుస్తున్నారని మండిపడ్డారు. "రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా కూటమి నేతల రౌడీయిజం, గుండాగిరీతో అరాచక పాలన కనిపిస్తోంది. నిత్యం వీరి దాడులతో రాష్ట్రం రక్తమోడుతోంది. మరోపక్క మహిళలకు, బాలికలకు కూడా టీడీపీ సైకో బ్యాచ్ నుంచి రక్షణ ఉండటం లేదు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు టీడీపీ నాయకుల దారుణాలకు, ఆగడాలకు అండగా నిలబడి ప్రోత్సహిస్తున్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలన సాగిస్తానని దేవుడి సాక్షిగా ప్రమాణం చేసిన చంద్రబాబు, దానికి భిన్నంగా టీడీపీ కార్యకర్తలు చేస్తున్న దారుణాలకు అండగా నిలబడుతున్నాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పుకోలేక అధికార మదంతో ఊగిపోతూ వైయస్ జగన్‌ని భూస్థాపితం చేస్తానని బెదిరింపులకు దిగుతున్నాడు. ఇది మాటల పాలనే తప్ప చేతల పాలన కాదని ప్రజలు కూడా అంచనాకి వచ్చేశారు. సంక్రాతి నాటికి రోడ్ల మీద గోతులు పూడుస్తామని చెప్పారు. ఆరు నెలలు దాటినా దానికి అతీగతీ లేదు. ఏడాది కూటమి పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. - టీడీపీ అవినీతిని అడ్డుకున్నందుకే దాడి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆదేశాలతో ఆయన అనుచరులు గుంటూరు జిల్లా మన్నవ గ్రామంలో చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తుంటే కలెక్టర్‌కి ఫిర్యాదు చేసి నాగమల్లేశ్వర రావు అడ్డుకున్నాడు. నియోజకవర్గంలో టీడీపీ నాయకుల అవినీతి, అరాచకాలను ఆయన ప్రశ్నిస్తున్నాడు. దీంతో ఎమ్మెల్యే అండతో ఆయన అనుచరులు నాగమల్లేశ్వర రావు పై పట్టపగలు అతి కిరాతకంగా రాడ్డులు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఎమ్మెల్యే అంతా వెనకుండి నడిపించి, ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు. బొనిగెల నాగమల్లేశ్వర రావు పై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ గతంలో టీడీపీ నాయకుడు బాబూరావు మీద జరిగిన దాడికి ప్రతీకారం అంటూ టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర నీతులు చెబుతున్నాడు. వాస్తవానికి ఆ రోజు బాబూరావు మీద దాడి జరుగుతుంటే అడ్డుకున్న వ్యక్తి నాగమల్లేశ్వర రావు అని గ్రామంలో ఎవర్ని అడిగినా చెబుతారు. పైగా ఆరోజు బాబూరావు మీద దాడి చేసిన నిందితులంతా ఇప్పుడు టీడీపీ జెండాలు మోస్తూ ఎమ్మెల్యే నరేంద్ర వెనుకే తిరుగుతున్నారు. బాబూరావును కాపాడిన నాగమల్లేశ్వర రావు మాత్రం దారుణంగా దాడికి గురయ్యాడు. నరేంద్ర చెప్పినట్టు నాగమల్లేశ్వర రావుకి దాడులు చేసే మనస్తత్వమే ఉంటే గత నాలుగు పర్యాయాలుగా ఆయనే గ్రామ సర్పంచ్‌గా ఎలా ఉంటూ వస్తాడు? టీడీపీ హయాంలోనూ ధూళిపాళ్ల నరేంద్ర ఎమ్మెల్యేగా ఉండగా కూడా ఆయనే గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. అంతకుముందు ధూళిపాళ్ల తండ్రి ఉన్నప్పుడు సైతం వారి కుటుంబ సభ్యులనే ప్రజలు గ్రామ సర్పంచ్‌లుగా గెలిపిస్తూ వస్తున్నారు. నిజంగా ఆయనకు దాడులు చేసే నేపథ్యమే ఉంటే ఆయన్ను, వారి కుటుంబాన్ని ప్రజలు దశాబ్దాలుగా ఎందుకు ఆదరిస్తారో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర సమాధానం చెప్పాలి. రెచ్చగొట్టి దాడులు చేయించడమే ఎమ్మెల్యే పనికూటమి పార్టీలు 164 సీట్లు గెలిచినప్పటికీ మన్నవ గ్రామంలో మాత్రం వైయస్సార్సీపీకే మెజార్టీ వచ్చింది. దానికి నాగమల్లేశ్వర రావు నాయకత్వమే కారణమని తెలుసు. తన రాజకీయ లబ్ధి కోసం గ్రామంలోని ప్రత్యర్థులను రెచ్చగొట్టి నాగమల్లేశ్వర రావు హత్యకు ప్రేరేపించాడు. ఇటీవల జరిగిన టీడీపీ మినీ మహానాడులో ఆ పార్టీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చౌదరి మన్నవ గ్రామం గురించి ప్రస్తావిస్తూ వైయస్సార్సీపీ వారిని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చాడు. అలాంటి ఆలోచనలు ఉంటేనే నాతో నడవండి లేదంటే పక్కకు తప్పుకోండని హెచ్చరికలు జారీ చేశాడు. నా ఆలోచనల మేరకు నడుచుకోకపోతే నాతో ఉండాల్సిన పనిలేదని హూంకరిస్తూ మాట్లాడాడు. అంటే, నాగమల్లేశ్వర్రావు మీద దాడికి ఆరోజే పరోక్షంగా ఎమ్మెల్యే నరేంద్ర ఆదేశాలిచ్చాడు. గ్రామాల్లో అశాంతి, అల్ల ర్లు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందడం ధూళిపాళ్లకు వెన్నతో పెట్టిన విద్య. మన్నవ గ్రామా నికి పక్కనే ఉన్న పొన్నూరు మండలం వెల్లలూరు లోనూ గతంలో ఇదే జరిగింది. గ్రామంలో టీడీపీకి మెజారిటీ రావడం లేదనే కోపంతో అల్లర్లను ప్రోత్సహించి ఆరు మర్డర్లకు కారణమయ్యారు. జగన్ రాడని చెప్పడానికి పవన్ కళ్యాణ్ ఎవరు? పార్టీ పెట్టి, సొంతంగా పోటీ చేసి భారీగా ప్రజామోదంతో అధికారంలోకి వచ్చి తన పాలనలో ఒక మార్క్ క్రియేట్ చేసిన నాయకులు వైయస్ జగన్. అలాంటి జగన్‌ని మళ్లీ అధికారంలోకి రానివ్వను అనడానికి పవన్ కళ్యాణ్ ఎవరు? వైయస్ జగన్ గురించి మాట్లాడే స్థాయి పవన్‌కు లేదు. చంద్రబాబుకి నష్టం జరిగినప్పుడు తప్ప ఎప్పుడైనా పవన్ కళ్యాణ్ బయటకొచ్చాడా? జగన్ మళ్లీ రావాలా వద్దా అనేది నిర్ణయాల్సింది ప్రజలే తప్ప పవన్ కళ్యాణ్, చంద్రబాబు కాదుఅని పేర్ని నాని విమర్శించారు.

## 'కలిసి ముందుకు సాగేందుకే చేతులు కలిపాం'

మొదటిపేజీ తరువాయి

2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.

ప్రముఖ పరిశ్రమలను గుజరాత్‌కు తరలించుకున్నారు!

గత 11 ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముంబయికి, మహారాష్ట్రకు ఏం చేశాయని ఉద్ధవ్ ప్రశ్నించారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ద్వారా శివసేన (ఉద్ధవ్) చేపట్టిన అభివృద్ధి కార్య క్రమాల గురించి అందరికీ తెలుసన్నారు. ముంబయిలోని ప్రముఖ పరిశ్రమలను సైలెంట్‌గా గుజ రా త్‌కు తరలించుకుపోయారని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర వెన్ను విరిచే ప్రణాళికలో భాగంగానే ఇలాంటివన్నీ చేస్తున్నారని ఉద్ధవ్ మండిపడ్డారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కోసం ఏం చేశారని తమను ప్రశ్నించే వాళ్లు, మహారాష్ట్రలోని ముఖ్య పరిశ్రమలు గుజరాత్‌కు ఎందుకు తరలిపోతున్నాయి అనే దానికి బదులివ్వాలన్నారు. మహాయుతి ప్రభుత్వం వైఫల్యం వల్లే మహారాష్ట్రలోని డైమండ్ వ్యాపారమంతా గుజరాత్‌కు తరలిపోయిందని ధ్వజమెత్తారు. ఫడణవీస్ సర్కారు చేష్టల వల్లే మేం కలిశాం : రాజ్ ఠాక్రే..మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌పై ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే ఫైర్ అయ్యారు. తమ ఇద్దరు సోదరులను కలపడం బాలాసాహెబ్ ఠాక్రే వల్ల కూడా కాలేదని, ఫడ్నవిస్ సర్కారు చేష్టల వల్ల తమ మధ్య దూరం తొలగిపోయిందన్నారు. మహారాష్ట్రలో హిందీ భాషను తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయంపై తాను రాష్ట్ర మంత్రి దాదా భూసేను నిలదీశానని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్‌లలో మూడో భాషగా ఏముందని ఆయన్ను ప్రశ్నించినట్లు రాజ్ ఠాక్రే చెప్పారు. హిందీ పాలిత రాష్ట్రాల్లోనే లేని రూల్‌ను మహారాష్ట్రలో బలవంతంగా ఎందుకు అమల్లోకి తెచ్చారని దాదా భూసేను ప్రశ్నించినట్లు తెలిపారు. అయితే తాను హిందీ వ్యతిరేకిని కాదని, ఏ భాషనూ వ్యతిరేకించనని తేల్చి చెప్పారు. మరాఠా సామ్రాజ్యం చాలా ప్రాంతాలను పాలించినా, ఎన్నడూ ఆయాచోట్ల మరాఠీని బలవంతంగా రుద్దలేదన్నారు. కానీ హిందీని బలవంతంగా రుద్దే ప్రక్రియను మహారాష్ట్రలోనే ప్రయోగాత్మకంగా మొదలుపెట్టినట్లుగా కనిపిస్తోందని రాజ్ ఠాక్రే విమర్శించారు. దీన్ని మహారాష్ట్ర ప్రజలు వ్యతిరేకించకుంటే, ముంబయి నగరాన్ని రాష్ట్రం నుంచి వేరు చేసేందుకూ వెనుకాడరని మండిపడ్డారు.

మరాఠీపై ఉన్న ప్రేమను ప్రశ్నించగలరా?..."మా పిల్లలు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో చదువుకున్నారు. అయితేఏంటి? మరాఠీ మీడియం స్కూళ్లో చదువుకున్న దాదా భూసే మంత్రి అయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో చదివిన ఫడ్నవిస్ సీఎం అయ్యారు. అయితే ఏంటి ? నేను మరాఠీ మీడియం స్కూలులో చదివాను. బాలాసాహెబ్ ఠాక్రే, మా నాన్న శ్రీకాంత్ ఠాక్రేలు ఇంగ్లిష్ మీడియంలో చదివారు. వాళ్లందరికి మరాఠీ భాషపై ఉన్న ప్రేమను ఎవరైనా ప్రశ్నించగలరా ? రేపు నేను హిబ్రూ భాషను కూడా నేర్చుకుంటాను. అలా చేసినంత మాత్రాన నాకు మరాఠీపై ఉన్న ప్రేమను ఎవరైనా ప్రశ్నిస్తారా ? మహారాష్ట్రలో ఉండే గుజరాతీలైనా, ఎవరైనా సరే మరాఠీ తెలిసిన వారై ఉండాలి. అయితే మరాఠీ భాషలో మాట్లాడనంత మాత్రాన వారిని కొట్టాల్సిన అవసరం లేదు. ఎవరైనా అనవసర డ్రామాలు చేస్తే మాత్రం మీరు గూబలు గుయ్‌మనేలా కొట్టండి. దాని వీడియోలు తీయకండి. బాధిత వ్యక్తే అందరికీ చెప్పుకోనివ్వండి" అని ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈ సభ ప్రారంభం కావడానికి ముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి ఉద్ధవ్, రాజ్ సోదరులు పూలమాల వేశారు. ఈసందర్భంగా ఇద్దరు సోదరులు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు.

## ఇంకా 40 సంవత్సరాలు జీవించాలని నేను ఆశిస్తున్నా: దలైలామా

మొదటిపేజీ తరువాయి

ఈ వేడుకల్లో భాగంగా ప్రధాన ఆలయంలో దీర్ఘాయుష్షు ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. దీనికి 15వేల మందికిపైగా హాజరయ్యారు. వీరిలో భక్తులు, టిబెటన్ బౌద్ధమత ప్రతినిధులు, వివిధ మఠాల సీనియర్ లామాలు ఉన్నారు.

భారత్‌లో ఆశ్రయం

తాను స్వదేశాన్ని దేశాన్ని కోల్పోయి భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నానని, అయినప్పటికీ టిబెట్‌లోని ప్రజల కోసం చాలా మేలు చేయగలిగాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైనా నాయకుడు మావో జెడాంగ్‌ను తాను కలుసుకున్న విషయాన్ని దలైలామా గుర్తు చేసుకున్నారు. "మావో జెడాంగ్ 'మతం ఒక విషం' అని వ్యాఖ్యానించారు. కానీ నేను దానికి ప్రతిస్పందించలేదు. అతను మంచిని చెడుగా చూశాడు. కానీ అతనిపై నాకు కరుణ కలిగింది. తరువాత నేను నెహ్రూను కలిశాను. నా జీవితాంతం మతం పట్ల ఆసక్తి ఉన్నవారిని, ఏమాత్రం ఆసక్తి లేనివారిని చాలా మందిని కలిశాను" అని దలైలామా పేర్కొన్నారు. 'బౌద్ధమత గ్రంథాల ప్రకారం- ప్రజలు విభిన్న మానసిక స్వభావాలు, అభిరుచులు కలిగి ఉంటారు. ప్రతి ఒక్కరూ ఆనందం కోసం ప్రయత్నిస్తారు. మతం లేదా విశ్వాసం లేనివారు కూడా ఆనందాన్ని పొందడానికి, బాధల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి, ఈ భూమిపై ఉన్న అందరూ, చివరకు టిబెటన్లు కూడా బాధలను కోరుకోరు. వాస్తవానికి మనమందరం ఆనందాన్ని కోరుకుంటాం. ఈ కోణంలో చూస్తే మనమందరం ఒక్కటే. కనుక ఎవరి పద్ధతుల్లో వారు బాధలు తగ్గించుకుని, ఆనందం పొందడానికి కృషి చేయాలి' అని దలైలామా పేర్కొన్నారు.

వారసుడి ఎంపికపై వివాదం

దలైలామా తన వారసుడి ఎంపిక విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు తన వారసుడి ఎంపిక బాధ్యతను అప్పగించారు. అది కూడా తన మరణానంతరం మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. భారత్ కూడా దలైలామాకు పూర్తి మద్దతు ఇచ్చింది. చైనా మాత్రం దలైలామా వారసుడి ఎంపికకు తమ ఆమోదం అవసరమని మొండివాదన చేస్తోంది. అయితే చైనాకు అలాంటి అధికారం ఏదీ లేదని సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ స్పష్టం చేశారు.

## అగనంపూడి అభిరామ్ అపార్ట్మెంట్లో సోలార్ పవర్ ప్రారంభించిన ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ ఎస్ రామకృష్ణ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




జివిఎంసి 79 వ వార్డు అగనంపూడి అభిరామ్ బ్లూ ఎవిన్ అపార్ట్మెంట్స్ లో 13 కెడబ్ల్యూ సామర్థ్యం గల పైలెట్ ప్రాజెక్టుగా సోలార్ విద్యుత్తు రూఫ్ టాప్ ని రెగ్యులేటర్ని కసింకోట సర్కిల్ ఈఈ ఎస్ రామకృష్ణ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం సోలార్ పవర్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి భవిష్యత్తులో బొగ్గు నీరు తగ్గుతున్న తరుణంలో విద్యుత్ కి ప్రజలు ఇబ్బంది పడతారని భారత ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదన మీద ప్రధానమంత్రి సూర్యగ్రహ యోజన పథకం ప్రవేశపెట్టడం జరిగినది. సోలార్ పవర్ పై 200 ఇండ్లు గల నివాస ప్రాంతంలో సోలార్ పవర్ పై అవగాహన చేసుకుని సోలార్ పవర్ ఏర్పాటు చేసుకున్న అభిరామ్ అపార్ట్మెంట్ నివాసకుల్ని అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన అపార్ట్మెంట్ వారు కూడా సోలార్ పవర్ సద్వినీ చేసుకోవాలని కోరారు.బ్లూ ఎవెన్ అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ఎస్ రావు కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏపీ ఈ పి డి సి ఎల్ విద్యుత్ అధికారులు సంపూర్ణ సహకారంతో మేము సోలార్ విద్యుత్ని ఏర్పాటు చేసుకున్నామని ఈ ప్రాంతంలో విద్యుత్తు ఇచ్చి తగులు రావడం వల్ల విద్యుత్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారని కావున ఆ సమస్య పరిష్కరించాలని కోరారు ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ డి ఈ దాసరి శివ శంకర ప్రసాద్ ఏఈ జె లక్ష్మణరావు లైన్ ఇన్స్పెక్టర్ టి శ్రీనివాస్ స్థానిక టిడిపి నాయకులు బండారు చందు రమేష్ పలక అచ్యుత్ స్థానిక అసోసియేషన్ సభ్యులు అర్జున్ రావు సన్యాసిరావు జి రామకృష్ణ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని నగరంలో బైక్ర్యాలీ

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



లేబర్ కోడ్ల రద్దుచేయాలని 2025 జూల్కై 9న దేశవ్యాప్తంగా సమ్మె జరుగుతున్నది. యావత్ కార్మికవర్గం సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాం.లేబర్ కోడ్ల వల్ల తనిఖీలు ఎత్తివేశారు. గతంలో ఒక కార్మికుడు గాని, యూనియన్ గాని ఫిర్యాదు చేస్తే వెంటనే ఫ్యాక్టరీ అధికారులు తనిఖీలు చేసేవారు. ప్రమాదాలు నివారించేవారు. కానీ నేడు ఇన్స్పెక్షన్స్ పూర్తిగా ఆగిపోయాయి. యాజమాన్యాలు భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ, బోనస్, కనీసవేతనాలు అమలు గురించి కూడా తనిఖీలు లేకపోవడంతో ఏ ఒక్క చట్టం అమలు కావడం లేదు. గతంలో ఉన్న ఇన్స్పెక్షన్లో ఉన్న పద్ధతి అమలు చేయాలని జెఏసి డిమాండ్ చేస్తున్నది. బిఎంఎస్ రెండు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్ ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్లో కనీసవేతనం రోజుకు రూ?178/%-%లుగా నిర్ణయించింది. దేశంలో ఎక్కడైనా ఇంత తక్కువ వేతనం అమలులో ఉందా?. బిఎంఎస్ లేబర్ కోడ్ల సమర్ధిస్తూ జూల్కై 9 కార్మిక సమ్మెను వ్యతిరేకించడం కార్మికవర్గానికి ద్రోహం చేయడమే. విశాఖ స్టీల్ను ప్రైవేట్కు అప్పగించి కార్మికవర్గాన్ని బాగా తగ్గించి రోబోట్స్ మరియు ఆటో మిషన్ పద్ధతిలో విశాఖ స్టీల్ను నడపాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. దీనిని బిఎంఎస్ నాయకత్వం సమర్ధించడం విశాఖ స్టీల్కు ద్రోహం చేయడమే. బిఎంఎస్ ట్రేడ్ యూనియన్గా మాట్లాడే నైతిక హక్కులేదు. కార్మికవర్గం యావత్ జూల్కై 9 సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈ రోజు జివియంసి గాంధీ విగ్రహం నుండి పూర్ణామార్కెట్, కొత్తరోడ్డు, డాబాగార్డెన్స్, ఆర్టిసి కాంప్లెక్స్, గురుద్వార జంక్షన్, మద్దిలపాలెం మీదుగా బైక్ ర్యాలీ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించాము. . బైక్ యాత్రలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.యం.శ్రీనివాస్ కార్యదర్శులు బి.జగన్, కుమారి, పి వెంకట్రావు, వి.కృష్ణారావు, వై.రాజు, ఏఐటియుసి నాయకులు మన్మధరావు, జెడి నాయుడు, నాగరాజు, వైఎస్ఆర్టియుసి నాయకులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్ఠతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాను అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు.రేపు తొలి ఏకాదశి సందర్భంగా ఉదయం ఎనిమిది గంటల నుండి ఆలయ ప్రాంగణంలో పేద పండితుల సమక్షంలో తులసి పూజ కార్యక్రమం నిర్వహించబడును కావున భక్తులు యావన్మంది హాజరవ్వాల్సిందిగా నిర్వాహకులు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాంద్రంగి జగరాజ్ ,పెంటకోట రాజు,కొవిరి జానకి, గొరుసు రామలక్ష్మి, దేవి టీచర్, తిప్పల స్వాతి,శరగడం సావిత్రిమ్మ, ఆర్. లత,గవర లక్ష్మి, నాగమణి, హిమజ, పద్మ, భవాని, కుమారి, రమ, గౌరీ, కల, బుజ్జమ్మ, లత,శ్రీలక్ష్మి, చాముండేశ్వరి, సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో ప్రభుత్వం ఎర్పడి ఏడాది పాలనలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేసంసారం సుపరిపాలనలో తొలి అడుగు సిద్ధార్థ నగర్లో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు వార్డు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో అర్హులకు అందుతున్న సంక్షేమ పథకాలు వివరాలు మరియు ప్రభుత్వ పాలనపై అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, జాన్ రమేష్,బలిరెడ్డి నాగేశ్వరావు, దాలయ్య, ఏటీయన్ మూర్తి, పోతల కృష్ణ, సుందర్ సునీల్,సత్యనారాయణ, మూర్తి, సిద్ధార్థ నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## మునగ సాగుతో రైతు ఆర్థిక బాసట- ఉపాధి హామీలో ఉచితంగా పంట సాగుకు సహాయం

**- రెండు వరుసల్లో మునగ పంట పెంపకానికి శ్రీకారం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రస్తుత పరిస్థితుల్లో మునగ సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం లభిస్తుందని.. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఉపాధి హామీ పథకం సహాయంతో మునగసాగు చేపట్టి, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ శనివారం నందిగామ మండలం, సోమవారం గ్రామంలో ఓ రైతు పొలంలో మునగ విత్తనాలు నాటి రెండు వరుసల్లో మునగ పంట పెంపకం పద్ధతికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మునగ సాగును ప్రధాన పంటగా లేదా పొలం గట్ల వెంబడి చుట్టూ అంతర పంటగా చేపట్టవచ్చని తెలిపారు. ప్రత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయలు పండించే రైతులు వారి పొలం చుట్టూ రెండు వరుసల్లో ఎకరానికి 190 మొక్కలు నాటితే ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకుగాను పూర్తి ఉచితంగా రూ. 31 వేల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ మొక్కల ద్వారా దాదాపు రూ. 1,50,000 అదనపు ఆదాయం పొందొచ్చన్నారు. ఎకరంలో మునగను ప్రధాన పంటగా సాగుచేస్తే 448 మొక్కలకుగాను ఉపాధి హామీ పథకం నుంచి రెండేళ్లకు రూ. 94,275 ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. దీనిద్వారా ఎలాంటి పెట్టుబడి లేకుండా రూ. 2.60 లక్షల నుంచి రూ. మూడు లక్షల వరకు ఆదాయం పొందొచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో/ఉపాధి హామీ ఏపీవో, గ్రామ సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## దార్శనిక ప్రణాళికలతో స్వర్ణాంధ్ర సాకారానికి గట్టి పునాదులు..

**- 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) లక్ష్యం**
**- జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




వికసిత్ భారత్లో స్వర్ణాంధ్రకు కీలకభాగస్వామ్యం లక్ష్యంగా అందుబాటులో ఉన్న వనరులు, బలాలు, సవాళ్లు ఆధారంగా ఎన్టీఆర్ జిల్లా, నియోజకవర్గాల దార్శనిక కార్యాచరణ ప్రణాళికల ముసాయిదాలను తయారు చేశామని.. 2047 నాటికి రూ. 18.23 లక్షల కోట్ల జీడీడీపీని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, జిల్లా దార్శనిక కార్యాచరణ ప్రణాళిక యూనిట్ ఛైర్మన్ సత్యకుమార్ యాదవ్ అన్నారు.శనివారం ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ దార్శనిక ప్రణాళికలు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, కేడీసీసీ ఛైర్మన్ నెట్టెం రఘురామ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రణాళికపై కలెక్టర్ లక్ష్మీశ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వగా ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రణాళికలను ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు వివరించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ వ హ ట్ల ఁ ు త్ హ సుపరిపాలనలో కీలక అధ్యాయం పీ4 అని.. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పన జరిగిందని.. వీటిని సరైన కార్యాచరణతో అమలుచేసేం దుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా దీన్ని 2028-29 నాటికి రూ. 6,38,946కు, 2047-48 నాటికి రూ. 62,88,851కు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వివరించారు. నియోజకవర్గాల స్థూల ఉత్పత్తి, విలువ జోడింపులను పెంచడం ద్వారా జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఇది స్వర్ణాంధ్రకు దోహదపడుతుందన్న ఉద్దేశంతో ఎక్కడా లేని విధంగా నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్లను ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. స్వల్ప, మాధ్యమిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగిందని.. వాటిని చేరుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభివృద్ధి ఆకాంక్షితులు సమన్వయంతో పనిచేయను న్నట్లు వివరించారు. క్వాంటం వ్యాలీ అనుబంధ కార్యకలాపాలతో పాటు ఆధ్యాత్మిక, ఎకో, నదీ పర్యాటకంపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుంటూ, సద్వినియోగం చేసుకొని లక్ష్యాల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ప్రగతిపై నిరంతర మదింపు ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**నైపుణ్యాభివృద్ధి కీలకం: ఎంపీ కేశినేని శివనాథ్**

యువత సుస్థిర ఉపాధి అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ఆటోనగర్లో ఆటోమొబైల్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చాలా ముఖ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నగరంలో కొత్తగా వివిధ ప్రాంతాల్లో ఈట్ స్ట్రీట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరముం దన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎం ప్రణమ్ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. విజయవాడలో సేవారంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.సమావేశంలో సీపీవో వై.శ్రీలత, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళిక యూనిట్ల ప్రత్యేక అధికారులు డి.చంద్రశేఖర్, డీఎంఎఫ్ విజయకుమారి, ఎ.రవీంద్ర రావు. డా. ఎం.హనుమంతరావు, పి.బాలాజీకుమార్, జి.మహేశ్వరరావు, టి.వెంకట సతీష్తో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యారంగ నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలేని బికోడూరు మండలానికి 100 కోట్లు నిధులు కేటాయించాలి: సిపిఐ

**"అర్హులైన ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి పట్టా, రెండు ఎకరాల బంజర భూమి ఇవ్వాలి సిపిఐ**

ప్రజాభూమి పోరుమామిళ్ల :




కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పాలక ప్రభుత్వం విఫలం అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ముందుగా సిపిఐ అరుణ పతాకాన్ని వీరశేఖర్ ఎగరవేసి, బి కోడూరు నాలుగో మండల మహాసభ ప్రారంభించడం జరిగింది అలాగే బి కోడూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పేద బడుగు, బలహీన ,వర్గాల కోసం, విద్యార్థి యువజన ,శ్రామిక ,కార్మిక కర్షకవర్గాల కోసం అనునిత్యం పనిచేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు బి కోడూరు మండలంలో ఏ గ్రామంలో చూసినా స్మశానాల సమస్య అధికంగా ఉన్నది వాటిని త్వరగా రెవిన్యూ అధికారులు రికార్డులో రుద్రభూమిగా నమోదు చేయాలన్నారు. అలాగే మున్నిల్లి గ్రామానికి ఇంటి పట్టాలు ఇవ్వడం లో ఉన్న సరదా ఆ భూములు ఎక్కడ ఉన్నాయో చూపించేందుకు సహకరించని రెవెన్యూ అధికారులు ఏమంటారు చెప్పాలన్నారు

"మండలంలో 10 సంవత్సరాలుగా ఒక్క అసైన్మెంట్ కమిటీ జరగకపోవడం, దోచుకున్న వానికి దోచుకున్నంత రీతిలో మండలంలోని వందల ఎకరాలు కబ్జా కావడం ఒక్క ఎకరా భూ పంపిణీ చేయాలన్న ఇవ్వలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉన్నదని వారన్నారు.వెంటనే ఉన్నత అధికారులు చొరవ తీసుకొని గ్రామాలలో పార్టీలకు కులాలకు అతీతంగా ఇంటి పట్టా బంజర భూమి కేటాయించాలని సిపిఐ నాలుగవ మండల మహాసభలో మండల సమగ్ర అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటాలు చేస్తామని వారు అన్నారు. అనంతరం భోజన ఏర్పాటు చేసుకొని అందరూ ఐక్యమత్యంతో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పివి రమణ, బి రవి కుమార్, సనమాల చెన్నయ్య, సునీల్ కుమార్, ఎర్రబెల్లి ప్రసాద్, శేఖర్, శ్రీను, రంగమ్మ,, వెంకటసుబ్బయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, పోలమ్మ , అధిక సంఖ్యలో ఈ కోడూరు మండల ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలకు సత్యసాయి జిల్లాక్రీడాకారిణిలు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 3వ తేదీ నుండి 14వ తేదీ వరకు జారా?ండ్ రాజధాని రాంచి లో జరుగుతున్న15వ జాతీయస్థాయి సబ్ జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా కు చెందిన మధురిమా బాయ్, వైష్ణవి,వర్ష ఎంపికయ్యారు. అలాగే కేరళ రాష్ట్ర జట్టుకు తలారి హేమ ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారిణి లను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్యప్రకాష్, సత్యసాయిజిల్లా అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్,వైస్ ప్రెసిడెంట్ ఉడుముల రామచంద్ర,గౌరీ ప్రసాద్,మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర,ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్,చందు,సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ హాకీ కోచ్ హుస్సేన్ డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , అమునుద్దీన్ ,కిరణ్, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియ జేసారు. హాకిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యము అని వారు స్పష్టం చేశారు.

## కోలాహలంగా జగన్నాథ రథయాత్ర -తరలివచ్చిన భక్తులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో శనివారం కోలాహలంగా జగన్నాథ రథయాత్ర జరిగింది. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు రథయాత్రలో పాల్గొన్నారు. పట్టణంలోని హరే కృష్ణ కల్చరల్ సెంటర్ నుండి ప్రారంభమైన రథయాత్ర ఆర్టీసీ కాలనీ, బి ఎస్ టి పెట్రోల్ బంక్, అంబేద్కర్ సర్కిల్, మెయిన్ బజార్, చిన్న మార్కెట్ మీదుగా వాల్మీకి కళ్యాణ మండపం వరకు కొనసాగింది. సర్వాంగ సుందరంగా అలంకరించిన గతంలో శ్రీకృష్ణ విగ్రహాన్ని ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. హరే



కృష్ణ హరే రామ, హరే రామ హరే కృష్ణ అంటూ భజనలు చేయగా రథం ముందు మహిళలు ర ం గ ు ర ం గ ు ల రంగవల్లికలు వేయగా ర ధ ‍ య ా త ్ర కొనసాగింది. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు నడుమ రథయాత్ర వేలాది మంది భక్తుల కృష్ణ నామస్మరణ నడుమ కొనసాగింది. సాయంత్రం వాల్మీకి కళ్యాణమంటపంలో శ్రీకృష్ణ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధులు శ్రీకృష్ణ రథయాత్ర విశిష్టతను భక్తులకు వివరించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాద వినియోగం చేశారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు భక్తులను ఎంతో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, కోటిపి హనుమంత్ రెడ్డిలతో ప్రజాసంఘాల నాయకులు తదితరు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి


## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ హోరెత్తిన కోట మండలం

ప్రజాభూమి, కామవరపుకోట



చింతలపూడి వైయస్సార్ సిపి పార్టీ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అధ్యక్షతన కామవరపు కోటలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ అధ్యక్షులు దూలం. నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని అన్నారు. "బాబు షూరిటీ మోసం గ్యారెంటీ" అంటూ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్, ఏలూరు వైసిపి నియోజకవర్గ కన్వీనర్ జయప్రకాష్, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం బాలరాజు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి.గురునాధరావు, లీడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగ.సందీప్,వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కేసరి. సరిత రెడ్డి, వైసిపి మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు జగ్గవరపు. జానకి రెడ్డి, జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన. నాగలక్ష్మి, లింగపాలెం వైసీపీ మండల అధ్యక్షులు అన్నపనేని. శాంతారావు, చింతలపూడి వైసీపీ పట్టణ అధ్యక్షులు కొప్పుల. నాగేశ్వరరావు, కామవరపుకోట మండల వైసీపీ అధ్యక్షులు రాయకుల. సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి. నాగేంద్ర, జంగారెడ్డిగూడెం పట్టణ వైసీపీ అధ్యక్షుడు కర్పూరం. గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జులై 9 తేదీ జరగబోయే అఖిల భారత సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు నిస్తున్నది.ఈ సమ్మెలో రాష్ట్రంలో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొంటారు.డిమాండ్ ఒకటి 45వ కార్మిక సదస్సు నిర్ణయం ప్రకారం మధ్యాహ్న భోజనం కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం 26000 ఇవ్వాలి, రెండు వా డిమాండ్ మెనోచార్జీలు ఒక్కొక్క విద్యార్థికి కనీసం 20 రూపాయలు ఇవ్వాలి. మూడవ డిమాండ్ గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. నాలుగవ డిమాండ్ వంట చేసేటప్పుడు అగ్ని ప్రమాదం గురైన వారికి నష్టపరిహారం 20 లక్షలు ఇవ్వాలి. ఐదవ డిమాండ్ 12 నెలలకు వేతనాలు ఇవ్వాలి. ఆరవ డిమాండ్ మధ్యాహ్న భోజన పథకం లో కార్పొరేట్ స్వచ్ఛంద సంస్థలు మరియు కేంద్రకృత వంటశాలపై నిషేదించాలి. ప్రైవేటీకరణ ఆపాలి అని మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి అన్నారు. అనంతరం ఎంఈఓ కి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు, మధ్యాహ్న భోజనం పథకం మండల కార్యదర్శి రాయల అనసూర్య అధ్యక్షురాలు కాగితాల మురళి,కార్మికులు వెంకటేశ్వరి, చాపల సువార్త,గంధం కుమారి పాల్గొన్నారు.

## రుద్రం కోటలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు





ప్రజాభూమి, వేలేరుపాడు

మండలంలోని రుద్రం కోట గ్రామపంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. వర్షాకాలం ఆరంభం కావటం, వరదలను దృష్టిలో పెట్టుకొని ముందుగానే పారిశుధ్య పనులు చేపట్టడం జరిగిందని పంచాయతీ సిబ్బంది తెలిపారు. గ్రామంలోని అన్ని బజార్లలో బ్లీచింగ్ పిచికారి చేయటం డ్రైనేజీలు మరమ్మతులు క్లోరినైజేషన్ వంటి కార్యక్రమాలను నిరవధికంగా కొనసాగిస్తున్నట్లు పంచాయితీ ఉపసర్పంచ్ గుద్దేటి పావని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది హెూమ్ కార్, దుర్గయ్య, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

## లబ్దిదారులకు సీయం సహాయ నిధి(సీఎంర్ఫ్ ) చెక్కులను పంపిణి చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక సహకారం గా సీయం సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులకు సీయం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.బడుగు బలహీన వర్గాల కు ఎన్డీఏ ప్రభుత్వం ఆపన్న హస్తంగా నిలుస్తోందని,ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయం పట్ల శ్రద్ధ చూపించే ఏకైక ప్రభుత్వం అది కూటమి ప్రభుత్వం మాత్రమే అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణ పేరుతో గోడలు కూల్చివేత

ప్రజాభూమి, కామవరపుకోట

కామవరపుకోట వీరభద్ర స్వామి వారి ఆలయానికి వెళ్లే దారిలో రహదారి విస్తరణ పేరుతో గోడలు కూల్చివేశారు. శుక్రవారం స్థల వివాదం నేపథ్యంలో జరిగిన గొడవ కారణంగా సందట్లో సడేమియా అన్న చందాన రోడ్డుకు ఇరుపక్కల ఉన్న గోడలను కొలతల ప్రకారం కాకుండా ఇస్తానుసారంగా ఆలయ ఈవో శ్రీనివాసు, ఆలయ ధర్మకర్త కొండూరు శ్రీధర్ దగ్గర ఉండి కూల్చి వేయించారు. ఏదైనా రహదారి విస్తరణ పనులు చేపట్టినప్పుడు రోడ్డుకు ఇరుపక్కల సమానంగా తీయించడం జరుగుతుంది. అలా కాకుండా ఆలయ సమీపంలో ఉన్న ఏడు కుటుంబాల వారికి చెందిన గోడలను కూల్చి వేయించారు. ఇదే రోడ్డులో ఉన్న ఆలయ పూజారికి చెందిన గోడను కనీసం పడగొట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ దారిలో అన్నింటికంటే రోడ్డుకు అడ్డుగా ఉన్న పూజారికి చెందిన గోడను పడగొట్టకపోవడం పట్ల బాధితులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఏదైనా రూలు అన్ని వర్గాల వారికి ఒకేలా ఉంటుంది కానీ ఒకరికి ఒకలా మరొకరికి మరోలా ఉండదని స్థానికులు పేర్కొంటున్నారు. గోడలు కూల్చివేసే సమయంలో ఎటువంటి ముందస్తు నోటీసులు అందజేయలేదని గోడకు ఉన్న గేట్లు సైతం విరిగిపోయాయని బాధితులు వాపోతున్నారు.



## సొంత ఇంటి కల సాకారం చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తాం : ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అర్హులందరికీ సొంతింటి కలసాకారం చేసే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళు తున్నామని ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. సంతృప్తికర పాలనే ధ్యేయంగా పేదలను అన్నివిధాలా ఆదుకునేందుకు పి-4 కార్యక్రమాన్ని కూడా ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష్యసాధన దిశగా కొనసాగుతోంది. ఇదేక్రమంలో శనివారం స్థానిక 3వ డివిజన్‌లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించీ, ఇంటింటి పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రతి ఇంటికీ వెళ్ళిన ఎమ్మెల్యే చంటి, ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ది వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఆయా మేళ్ళను వారికి వివరించీ, పథకాలు సక్రమంగా అందుతున్నదీ, లేనిదీ ఆరాతీశారు. ఇదేక్రమంలో స్థానిక సమస్యలను కూడా అడిగి తెలుసుకుని, వాటిని కూడా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఇళ్ళులేని నిరుపేదలకు కేటాయించిన 3వేల ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేశామన్నారు. అక్టోబర్ నాటికి 9వేల ఇళ్ళను నిర్మించే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే పేదరిక రేఖకు దిగువన ఉన్న పేదలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో చేపట్టిన బృహత్తర పి-4 కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించనున్నామన్న ఎమ్మెల్యే చంటి, కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజాధనాన్ని దోచిన ప్రతి ఒక్కరూ నుంచి ఆఖరి రూపాయి సహా రికవరీ చేస్తాం

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



"కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచిన ప్రతీ ఒక్కరు నుంచి ఆఖరి రూపాయి సహా రికవరీ చేస్తాం - దెందులూరు నియోజకవర్గ మొత్తం మీద ఎక్కడైనా వీళ్ళు వైసీపీ నాయకులు, కార్యకర్తలు అని లేదా, వీళ్ల మనుషులు వైసిపి జెండా మోసారు అనే వివక్షతో అయినా ఏ ఒక్క తల్లి కైనా వాళ్ళ బిడ్డ కైనా తల్లికి వందనం ఇవ్వకుండా మేము ఆపామని నిరూపించగలరా? వివక్ష లేని పాలనే మా విధానం. మీకు అసలు నీతి, నిజాయితి గురించి మాట్లాడే కనీస అర్హత ఇంకా ఉందా?? ": వైసిపి నాయకులను ఉద్దేశించి దెందులూరు ఎమ్మెల్యే వ్యాఖ్యనించారు."ఏడాది సుపరిపాలనలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నాం - దోచుకోవటమే లక్ష్యంగా గత వైసిపి నాయకులు పాలన చేసి దెందులూరు నియోజకవర్గాన్ని సర్వ నాశనం చేశారు - పైగా కనీసం ఆత్మసాక్షి అనేది కూడా లేకుండా ఆరోపణలు చేస్తున్నారు. దెందులూరు నియోజకవర్గంలో కాలనీల నిర్మాణాల పేరుతో దోచింది ఎన్ని కోట్ల రూపాయలో లెక్కలు తేల్చటానికి బహిరంగ చర్చకు సిద్ధమా?.. ఇళ్ళల్లో మీటింగ్ లు పెట్టుకుని రెచ్చి పోవడం కాదు. సిద్ధం అంటే బహిరంగం గానే చర్చిద్దాం - అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు దోపిడి చేసిన ప్రతి ఒక్కరి నుంచి ప్రజా ధనాన్ని తిరిగి రికవరీ చేసి కట్టిస్తాం. మీలాగా ప్రజలను వేధించే కక్ష సాధింపు పరిపాలన కూటమి ప్రభుత్వం చేయదు. దెందులూరు నియోజకవర్గం మొత్తంమీద వైసీపీ కార్యకర్తలు గాని, నాయకుల పిల్లలకు గానీ లేదా వైసిపి జెండా మోసారనే వివక్షతో ఏ ఒక్క తల్లి కైనా, బిడ్డకైనా తల్లికి వందనం ఇవ్వలేదని నిరూపించగలరా? అని ప్రశ్నిస్తున్నాను " దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. పెదవేగి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పెదవేగి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి, సంక్షేమ పనులను, అదేవిధంగా వివిధ శాఖల పనితీరును ఎమ్మెల్యే స్వయంగా సమీక్షించారు.

## మాధ్యమిక విద్యపై సమీక్ష - ఉత్తమ ఫలితాల దిశగా సమిష్టి కృషి అవసరం-జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అధ్యక్షతన మాధ్యమిక విద్య సెకండరీ ఎడ్యుకేషన్ పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉప విద్యా శాఖాదికారులు పాల్గొన్నారు.సమీక్షలో ప్రధానంగా స్కూల్ రీఓపెనింగ్, విద్యార్థులకు అవసరమైన సరఫరాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజన నిర్వహణ, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల మెరుగుదల, అలాగే జిల్లా పరిషత్ నిధులతో రూపొందించిన విజయకేతనం పుస్తకాల ప్రాముఖ్యత వంటి అంశాలపై చర్చించారు ఈ విద్యా సంవత్సరం జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రారంభానికి ముందు "బడి బాట" కార్యక్రమం ద్వారా విద్యార్థుల హాజరును పెంచే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్. ప్రారంభ వారంలో హాజరు పరిస్థితిపై చర్చించారు .విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, షూలు, బ్యాగులు, స్టేషనరీల వంటి విద్యా కిట్స్ పంపిణీ ప్రగతిపై సమీక్షచేసారు . కొన్ని మండలాల్లో సరఫరాలో ఆలస్యం ఉన్నట్టు గుర్తించి, వాటిని వెంటనే పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వేడి, నాణ్యమైన, పరిశుభ్రమైన విధంగా అందించాలనే దృష్టితో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకించి రూరల్ ప్రాంతాల్లో మెను పాటింపు, శుభ్రత, తాగునీరు, వంటగదుల పరిస్థితులపై పర్యవేక్షణ పెంచాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత పై పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల వివరాలను సమీక్షించి, తాత్కాలిక భర్తీకి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సైన్స్, మ్యాథ్స్ వంటి కీలక సబ్జెక్టుల కోసం ఉపాధ్యాయుల భర్తీ అత్యవసరం అని పేర్కొన్నారు.పాఠశాలల్లో విద్యుత్, తాగునీరు, , క్రీడా సామగ్రి వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విజయకేతనం పుస్తకాల ప్రభావం జిల్లా పరిషత్ నిధులతో ఉమ్మడి విద్యాశాఖ రూపొందించిన "విజయకేతనం" పుస్తకం గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంచినది. ఈ పుస్తకాన్ని ముందుగా విద్యార్థులకు అందించగలిగితే, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెరుగైన ఫలితాల సాధనకు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అందుకోసం అవసరమైన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని చెప్పారు. "ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థికి నాణ్యమైన విద్య, సరైన వసతులు, సరైన ఆహారం మరియు అవసరమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండేలా జిల్లా పరిషత్ నిరంతరం కృషి చేస్తోంది. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రతి ఉపాధ్యాయుడు, విద్యా అధికారుల పాత్ర ఎంతో కీలకం" అని ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ ఎం శ్రీహరి ,జడ్పీ డిప్యూటీ సి ఈ ఓ కె భీమేశ్వర్ , డి ఇ ఓ వెంకటలక్ష్మమ్మ ,నారాయణ ,ఉపవిద్యాశఖాదికారులు బోర్డ్ కార్యదర్శి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెం పంచాయతీలో సుపరిపాలనకు తొలి అడుగు

ప్రజాభూమి , కామవరపుకోట



మండలంలోని పలు గ్రామాల్లో మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ ( హరిబాబు ) ఆధ్వర్యంలో రామన్నపాలెం పంచాయతీ కొత్తూరువారిగూడెంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ యేడాది కూటమి పాలనలో ప్రభుత్వం అమలు చేసిన పలు కార్యక్రమాలను ఇంటింటింకి తిరుగుతూ వివరించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి సత్యనారాయణ, కార్యదర్శి కొత్తూరు రవి, నాయకులు మద్దిపోటి నాగలింగేశ్వరరావు, మెడంకి సత్యనారాయణ, కుటుంబరావు, మానుకొండ యోహాను, యేసు లక్ష్మణరావు, గెడ్డం వసంతరావు కృష్ణ, జాలపర్తి రాంబాబు, పాకలపాటి ధర్మారావు, మద్దిపోటి గోపాలకృష్ణ, పాకలపాటి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు డ్రమ్ములు క్యాన్లు, పాత్రలు, స్టవ్ లు పంపిణీ చేసిన ఏ ఎస్ డి ఎస్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని రేఖపల్లి ఏ ఎస్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు కషాయాలు తయారు చేయుటకు డ్రమ్ములు క్యాన్లు, పాత్రలు, మరియు స్టవ్ లను శనివారం పంపిణీ చేశారు. చింతూరు మండలం చదలవాడ పంచాయతీ లోని వాలుమోరుగొంది, తులసిపాక, సిరసనపల్లి, చదలవాడ, లక్కవరం, విఆర్ పురం మండలంలోని ములకనపల్లి పంచాయతీ నుండి కుందులూరు, గుల్లేటివాడ, గుంజవారి గూడెం, తెల్లవారి గూడెం, గొల్లగూడెం, కొత్తపేట గ్రామాల రైతులకు పకృతి వ్యవసాయం చేయుటకు మొత్తం పది గ్రామాల్లోని రైతులకు, 20 లీటర్ల క్యాన్స్ 40, 200 లీటర్ల డ్రమ్స్ 20, 100 లీటర్ల డ్రమ్స్10, 50 కేజీల పాత్రలు2, 20 కేజీల పాత్రాలు 6, స్టౌవులు 2 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ చల్లారి సాయి చైతన్య, క్లస్టర్ కోఆర్డినేటర్ మీనా, గొర్రె ముత్యాలరావు, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మీ హయాంలో అభివృద్ధి ఎక్కడ ఉంది, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడానికి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, గురించి మాట్లాడే అర్హత మాజీ శాసనసభ్యురాలు ధనలక్ష్మి కి లేదని, మీ హయాంలో అభివృద్ధి ఎక్కడ ఉంది, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడానికి అని తెలుగు యువత రాష్ట్రనాయకులు బొర్రా నరేష్ కుమార్, జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,తీవ్రంగా విమర్శలు చేశారు. శనివారం రేఖపల్లిలోని తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఐదేళ్లు అవినీతి తప్పఅభివృద్ధి ఎక్కడ చేశారో చెప్పాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ ద్వారా16 వేల ఉద్యోగాలు ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి 4000/రూపాయలు పంపిణీ చేశారని, తల్లికి వందనం పథకం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఇచ్చిందని, గత ప్రభుత్వంలో రహదారులన్నీ గోతులమయంతో ఉండేవి, ఇప్పుడు రోడ్లన్నీ నిర్మించిన అభివృద్ధి మీకు కనిపించటం లేదా అని వారు ప్రశ్నించారు.

ప్రజాభూమి


### రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ ను కలిసి

## శుభాకాంక్షలు తెలిపిన కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు పోకల వంశీ నాగేంద్ర మాధవ్ స్వగృహం విశాఖపట్నం యందు మర్యాదపూర్వకం గా కలిసిన కాకినాడ జిల్లా పూర్వ బీజేపీ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊట వీరబాబు, ఏలేశ్వరం బీజేపీ టౌన్ అధ్యక్షులు పైలా అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు నీలి సురేష్, రౌతులపూడి మండల అధ్యక్షులు లౌడ్ శ్రీను, పూర్వ మండల అధ్యక్షులు ఊట శ్రీనివాస్ , ఏలేశ్వరం రూరల్ మండల వైస్ ప్రెసిడెంట్ పతివాడ వెంకటేశ్వరరావు, కాకినాడ జిల్లా యువమోర్చ అధ్యక్షులు చిత్ర పాపారావు , యువమోర్చ జిల్లా కార్యదర్శి బాలేపల్లి చక్రి, ప్రత్తిపాడు నియోజకవర్గ యువమోర్చ నాయకులు సోము సత్తిబాబు మరియు తదితరులు నాలుగు మండలాల భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాప్రత్తిపాడు నియోజకవర్గ సమస్యల పై ఆయన తో మాట్లాడియున్నారు.

## నవోదయ రెండో జాబితా ఫలితాల్లో సత్తా చాటిన ఇద్దరు శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశానికి రెండవ జాబితాలో ఒమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ కోచింగ్ సెంటర్ నుండి ఇద్దరు విద్యార్థులు అర్హత సాధించారని కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు.ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఉన్న శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థినీలు మొదటి జాబితాలో నవోదయ విద్యాలయ ఆరో తరగతి ప్రవేశానికి ఇద్దరు విద్యార్థినీలు అర్హత సాధించగా, రెండవ జాబితాలో సుంకర వెంకట దుర్గ సాయి,బొల్లు జస్వంత్ జనరల్ కేటగిరీ నుండి ఎంపికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుంకర వీరబాబు,ఏవోలు మరియు అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అతి తక్కువ ఫీజులతో విలువలతో కూడిన విద్యను అందించడమే శ్రీ భారతి విద్యా నికేతన్ ప్రథమ లక్ష్యమని ఈ సందర్భంగా కరెస్పాండంట్ సుంకర వీరబాబు తెలిపారు.

## తొలి అడుగు పేరిట దిగువ శివాడ లో ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రచారం

ప్రజా భూమి రౌతులపూడి



రౌతులపూడి మండలం దిగువ శివాడ గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు పేరిట స్తానిక టిడిపి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు.. కార్యక్రమంలో భాగంగా టీడీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్య ప్రభ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.. నియోజకవర్గ వ్యాప్తంగా చేస్తున్న అభివృద్ధిని కూడా ప్రజలకు వివరిస్తూ , స్తానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంవత్సర పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానికులకు హామీ ఇచ్చారు. ఎన్నో ఏళ్లుగా సమస్యగా మిగిలిన రోడ్డు నిర్మాణం చేస్తున్నందుకు ఎమ్మెల్యే సత్యప్రభ కు పలువురు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు... కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు , మండల ఎంపీపీ రాజ్యలక్ష్మి, మండల పార్టీ ప్రెసిడెంట్ తమరాల సత్యనారాయణ , పైల సాంబశివరావు, విటంశెట్టి భాస్కర బాబు, చిటికెల రాజు ,పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ ఆధ్వర్యంలో

## సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం

ప్రజా భూమి శంఖవరం



కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం,జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ వెన్నా (ఈశ్వరుడు) శివ అన్నారు.సీఎం చంద్రబాబు, యువనేత నారా లోకేష్,ఎమ్మెల్యే సత్యప్రభ ఆదేశాలతో నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం కత్తిపూడిలో బూత్ నెంబర్ 161లో క్లస్టర్ ఇంచార్జి వెన్నా శివ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు పర్వత సురేష్,మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు,నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ,నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు.అందుతున్న సంక్షేమం,జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఏడాది పాలనలోనే ఎంతో అభివృద్ధి చేశారని,నియోజవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారని,అందుకే నియోజకవర్గంలో ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని రహదారుల్ని ఎమ్మెల్యే సత్యప్రభ చొరవతో బాగు చేశారన్నారు.ప్రజాపాలనలో మన కోట్లాది రూపాయలతో ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాధనాల లక్ష్మీబాబు, గాబు కృష్ణ,దూది సూరిబాబు, కంచిబోయిన శ్రీను,గాబు శివ, దేశీలంక వెంకటరమణ,కొయ్యా రమణ,నాయుడు ఈశ్వరరావు, మచ్చా రాజు,నాయుడు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ మెంబర్లు గా, ఆచంట శ్రీనివాస్, ముత్యాల రామరావు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రంపచోడవరం నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణ రావు, వైస్ చైర్మన్ సలాది బాపిరాజు మరియు పాలక వర్గ సభ్యులు అనగా మార్కెట్ కమిటీ మెంబర్లు గా మండల సీనియర్ టీడీపీ నాయకులు ఆచంట శ్రీనివాస్, ముత్యాల రామరావు ఇరువురు శనివారం రంపచోడవరం వ్యయసాయ మార్కెట్ కమిటీ కార్యలయం లో ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ నాయకులు, పలువురు మండల ప్రజలు ధన్యవాదాలు వ్యక్తం చేశారు.

## ఎంపీ అంబికాను కలిసిన సినీ యాక్టర్ సుమన్



నగరంలోని ఇస్కాన్ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడానికి అనంతపురం పట్టణానికి విచ్చేసిన ప్రముఖ సినీ నటుడు సుమన్ తో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కాసేపు ముచ్చటించారు. ఎంపీ కార్యాలయానికి సుమన్ ను ఆహ్వానించి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.

ప్రజాభూమి, అనంతపురము

## రాయుడు మిలటరీ హోటల్ యాజమాన్యం పై స్వామిజీ ఆగ్రహం

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామ శివారున నూతనంగా నిర్మించిన రాయుడు హోటల్ ఇటీవల దేశవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల్లో దుమారం రేపుతున్న నేపథ్యంలో హోటల్ ను పరిశీలించేందుకు శనివారం ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు విశాఖపట్నం శ్రీనివాసానంద సరస్వతీ స్వామిజీ బృందంతో కలిసి వచ్చారు. హోటల్ లో నిర్మించిన వెంకటేశ్వర స్వామి నమూనా పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నిర్మాణం తిరుమల తిరుపతి దేవస్థానం లో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి నమూనా లాగా నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడ ఏ హోటళ్లల్లో హిందువు దేవాలయాల నమూనాలు లాగా నిర్మితం కాలేదు అన్నారు.వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఎక్కడైనా పెట్టుకోవచ్చునని, ఇటువంటి ఆలయ నమూనా లాగా నిర్మాణం చేపట్టడం ద్వారా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు.ఇటీవల మల్లేపల్లి గ్రామంలో హోటల్ లో నిర్మించినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాపై దేశవ్యాప్తంగా రచ్చ జరుగుతున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించక పోవడం పై విచారం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ స్పందించి ఈ సమస్య పరిస్కారం కొరకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ త్వరితగతిన ఈ సమస్య పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే హోటల్ యజమాన్యాన్ని సున్నితంగా హెచ్చరిస్తూ వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనాన్ని తొలగించి చిత్రపటం రూపంలో గానీ, విగ్రహం రూపంలో గానీ నిర్మించుకోవాలని సూచించారు. లేనియెడల ఇరు రాష్ట్రాల హిందూ మత పెద్దలు హోటల్ వద్ద ధర్నాలు చేపట్టడం జరుగుతుందని, లా అండ్ ఆర్డర్ మా బాధ్యత కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,స్థానిక పోలీసులు ఇక్కడతో ఈ సమస్య ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈయన వెంట స్వామీజీలు, తదితరులు ఉన్నారు.

## ఏలేరు జలాశయం నుండి రైతులకు సాగునీరు విడుదల

**చివరి ఆయకట్టు రైతు వరకు కూటమి ప్రభుత్వం సాగునీరు అందిస్తుంది.**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ.**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు నుండి రైతులకు సాగునీరుని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తో ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు తో కలిసి ఏలేరు జలాశయం, తిమ్మరాజు చెరువుల నుండి ఆయకట్టు రైతులకు 250 క్యూసెక్కుల సాగునీరు శనివారం విడుదల చేశారు .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, సాగునీటి కాలువలు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులు, కాలువల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు.. నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువలలో పూడిక తీత పనులు చేపట్టడం జరిగింది అన్నారు . అలాగే సాగునీటి కాలువలు అభివృద్ధి చేసి నీరు పారుదల వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందన్నారు.. నియోజవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నాము అన్నారు . భవిష్యత్ లో నీరు అందలేదని, నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నామని ఏ రైతు కూడా బాధపడకూడదు , ప్రతి ఎకరాకు నీరు అందించాలి అనే లక్ష్యాలతో సాగునీటి ప్రాజెక్ట్ అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు.. అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులు కాలువల అభివృద్ధి కోసం ప్రస్తావించడం జరిగిందని అన్నారు.2014 లో చంద్రబాబు నాయుడు గారు ఏలేరు గోదావరి నదులను అనుసంధానం చేయడం ద్వారా ఏలేరు పూర్తి స్థాయి లో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగింది అన్నారు.. నీటి ఎద్దడి వంటి సమస్య ఉన్న రైతులు ఎప్పుడైనా తనను డైరెక్ట్ గా వచ్చి , కలవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల రైతులు,నీటి సంఘాల పాలక వర్గ సభ్యులు, కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఏలేశ్వరంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు గేటు ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



స్థానిక ఆర్టీసీ (పి టి డి) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన భాగంగా రెండవ రోజు శనివారం ఏలేశ్వరం డిపోలో మెయిన్ గేట్ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కెవి రావు మాట్లాడుతూ ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న పిడిటి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కారానికి నోచుకోకపోవడం చే నిరసన కార్యక్రమాలు కు రాష్ట్ర కమిటీ ఆదేశించినట్లుగా ఆయన తెలిపారు. ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులు మొదటి డ్యూటీ నుండి ఎర్రరిబ్బన్లు విధులకు హాజరయ్యారన్నారు. పి టి డి ఉద్యోగులకు పదోన్నతులు వెంటనే కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిస్రాత్మకంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 3000 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, పదివేల మంది సిబ్బంది నియమించాలని కోరారు. ఉద్యోగ భద్రత సర్కులర్ 2019 సంవత్సరంలో జారీ చేసిన 1/2019 జీవోను యధావిధిగా అమలు చేయాలని, పాత పద్ధతిలోనే వైద్య సౌకర్యాలు కల్పించాలని, 11 వ పి ఆర్ సి బకాయిలు చెల్లించాలని, 12వ పి.ఆర్.సి కమిషన్ వేసి ఐ ఆర్ ప్రకటించాలని, డి ఏ బకాయిలు, ఎస్ ఆర్, బి ఎస్, ఎస్ బి టి సొమ్ము ఇవ్వవలసిన వారికి ప్రకటించాలని, సి సి ఎస్ కార్యాలయం తరలింపు, నిధులు దుర్వినియోగాన్ని అరికట్టాలని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వ సహాయంతో ఆర్టీసీ కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ముందుండే ఆర్ ఈ ఎం ఎస్ స్కీమ్ వెంటనే అమలు చేయాలని, కాలం చెల్లిన బస్సులు బ్రేక్ డౌన్ కు గ్యారేజీ ఉద్యోగులను బాధ్యులను చేయడం మానుకోవాలని, మహిళ ఉద్యోగులు, గ్యారేజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తోట గంగారావు, ఎల్ ఎన్ రావు, జి ఎస్ నారాయణ, ఎల్.వి.ఎస్ నారాయణ, ఆర్ ఎన్ బి రావు, బి ఎల్ రాజు, కె ఎస్ దొర, కె.బి దొర, గ్యారేజీ చలం, పల్ల ప్రసాద్, కొండ, సిహెచ్ లోవరాజు తదితరులు ఉన్నారు.

## ఎల్లమిల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాభూమి గండేపల్లి .



ఏలేశ్వరం డిపో నుంచి కాత్రావులపల్లి, సూరంపాలెం,ఎల్లమిల్లి మీదగా వయా రాజమండ్రి కి బస్సు సౌకర్యం కల్పించాలని పలువురు గ్రామస్తులు ఇటీవల జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి వినతి పత్రం అందజేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేయడంతో శనివారం ఆర్టీసీ డిఎంజి సత్యనారాయణ, ఏవీఎస్ నారాయణ లు బస్సు సౌకర్యం కల్పించేందుకు రోడ్డు మ్యాప్ తయారు చేసినట్లు ఎల్లమిల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెంటనే స్పందించడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ బస్సు ఏర్పాటుతో ఇరు గ్రామస్తులకు ప్రయాణం సులభంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో మద్దుపూడి సత్యనారాయణ,మాదిరెడ్డి కృష్ణార్జున, దేవిశెట్టి బాబ్జి, నల్ల బాబు, తదితరులు ఆయన వెంట ఉన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సుపరి పాలనలో తొలి అడుగు గత ఆ క్రమంలో వర్మ మాట్లాడుతూ ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం విధ్వంసమే ఆలంబనగా పని చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు పరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరిస్తూ స్వయంగా ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల యొక్క అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు.. ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తూ. ప్రజల కష్ట సుఖాలు వింటూ ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్ మండల అధ్యక్షులు సకమళ్ళ గంగాధర్ మాజీ జెడ్పిటిసి మడికి ప్రసాద్ బర్ల అప్పారావు డైరెక్టర్ సుబ్బారావు రాజారావు వెంకట్రావు భారీగా టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్ర టిఎన్టియసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ నివాసంలో తేనీటి విందు స్వీకరించిన వంగవీటి రాధా

ప్రజా భూమి శంఖవరం



కాకినాడలో ఎంపీ సానా సతీష్ ఆఫీసులో జరిగిన సమావేశం అనంతరం బయలుదేరి తునిలో ఒక సమావేశానికి హాజరయ్యే క్రమంలో కత్తిపూడిలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ నివాసం వద్ద యూత్ లీడర్ వంగవీటి రాధా కాసేపు ఆగి తేనెటి విందు స్వీకరించారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ తో విచ్చేసిన యూత్ లీడర్ వంగవీటి రాధాకి రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ స్వాగతం పలికి శాలువా కప్పి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి మూర్తి వారి చిత్రపటాన్ని అందజేశారు. కాసేపు వారు తాజా రాజకీయ పరిస్థితులపై ముచ్చటించిన అనంతరం తుని బయలుదేరి వెళ్లారు.నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు,పర్వత సురేష్,కీర్తి సుభాష్,సాధనాల లక్ష్మీబాబు తదితరులు యూత్ లీడర్ వంగవీటి రాధాని కలిసిన వారిలో ఉన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు పరిష్కరించండి

## శ్రీ సత్యసాయి జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ అధ్యక్షులు జివైపి.రావు

ప్రజాభూమి, కదిరి(శ్రీ సత్య సాయి జిల్లా)



ఆర్టీసీ సంస్థలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పేర్కొన్న ప్రధాన డిమాండ్లను యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం శ్రీ సత్యసాయి జిల్లా రీజనల్ అధ్యక్షులు, ముఖ్య అతిథి జివైపి.రావు డిమాండ్ చేశారు. కదిరి డిపో ఆవరణలో శనివారం రెండో రోజు కదిరి డిపో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కే.దివాకర్ అధ్యక్షతన ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జివైపి.రావు, సివీపీలు ఆర్ఎస్ రెడ్డి, శంకరప్పతో పాటు కదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి ఎంకే రెడ్డి, గ్యారేజ్ కార్యదర్శి అక్బర్, కోశాధికారి సురేందర్, ఆర్ఎం. రెడ్డి మాట్లాడారు. ఈ క్రమంలో ఆఫీసు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపడుతున్నామని జివైపి.రావు తెలిపారు. ఇందులో భాగంగానే రెండు రోజుల పాటు అన్ని డిపోల్లో ఎర్ర రిబ్బన్ల నిరసన కార్యక్రమం, గేట్ మీటింగులు, ధర్నా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన 1/19 జీవోను అమలు పరచాలని, ఆర్టీసీ ఉద్యోగులకు పాత వైద్య విధానాన్ని అమలు పరచాలని కోరారు. ఆర్టీసీ యాజమాన్యం నూతన బస్సులు కొనుగోలు చేయాలని, ఉద్యోగ నియామకాలు చేపట్టాలన్నారు. మెడికల్ అన్ఫిట్ ఉద్యోగుల, మృతి చెందిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియమకాలు చేపట్టాలన్నారు. గ్యారేజ్ ఉద్యోగుల సమస్యల వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, రవి నాయక్, అనిల్, సుందర్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బస్టాండ్ ఆవరణలో ఉదయం విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఎర్ర బ్యాడ్జీలు ధరింపజేశారు. అనంతరం టి, భోజన విరామంలో గేట్ మీటింగ్, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు.

# లేపాక్షిలో టిడిపి కమిటీ సభ్యుల ఎంపికపై ప్రత్యేక సమావేశం

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్లో మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల ఎంపికపై కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ రాజకీయ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, లేపాక్షి మండల టిడిపి పరిశీలకులు పాండురంగప్ప, మాజీ కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషిచేసిన నాయకులు కార్యకర్తలకు ఎప్పటికీ గుర్తింపు ఉంటుందన్నారు. సంస్థాగత ఎన్నికల్లో సముచిత స్థానం లభిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ కమిటీల ఏర్పాటుకు సభ్యులను ఎంపిక చేయడమే నేటి సమావేశ ఉద్దేశ్యమన్నారు. నాయకులు కార్యకర్తల అభిప్రాయాల సేకరణ మేరకే కమిటీ సభ్యుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యుల అభ్యర్థిత్వాన్ని ఆశించే నాయకులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కమిటీలను ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపిక చేసి ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సిరి వరం కృష్ణప్ప, నాగలింగారెడ్డి బేవినహళ్లి ఆనంద్ కుమార్, మారుతి ప్రసాద్, సూర్య ప్రకాష్, రామచంద్రారెడ్డి, ప్రభాకరరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, నాగలక్ష్మి లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## -రెండో రోజూ కొనసాగిన ఎంప్లాయిస్ యూనియన్ నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆర్టీసీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ అంకితభావంతో పనిచేస్తుందని ఆ యూనియన్ రీజినల్ అధ్యక్షులు నారాయణస్వామి తెలిపారు. డిపో కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు కూడా డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీలో నూతనంగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డి.ఏ బకాయిలతోపాటు 11వ పిఆర్ సి అరియర్స్ మంజూరు చేయాలన్నారు. 1/2019 సర్క్యులర్ ను యధాతథంగా అమలు చేయడం వల్ల ఆర్టీసీ లో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. పాత పద్ధతిలోని ప్రమోషన్లను కల్పించడంతోపాటు వైద్య విధానాన్ని కూడా పాత పద్ధతిలోనే అమలు చేయాలన్నారు. దీనికి తోడు కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి అందివ్వాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, విగ్నేశ్వర, ఈర్షదుల్లా తదితరులు పాల్గొన్నారు

# రిషి విద్యాలయములో నో బ్యాగ్ డే కార్యక్రమం

## డీన్ భాస్కర్, సీఈవో రవీంద్ర

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో నవీన విద్యా విధానానికి తొలి అడుగులో భాగంగా నో బ్యాగ్ డే అండ్ పి త్రీ మోడల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు డీన్ భాస్కర్, సీఈవో రవీంద్ర, ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్,వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఋషి పాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి లేకుండా విద్యను అందించాలన్న ముఖ్య లక్ష్యంతోనే నో బ్యాగ్ డే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి శనివారం విద్యార్థులు వినోదాత్మక, క్రియాత్మక విద్యా పద్ధతుల ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా పి త్రి మోడల్ లో పర్వస్, ఫ్యాషన్, ప్రొఫార్మెన్స్, పద్ధతుల ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం సృజనాత్మకత కలుపుగోలుతనమును పెరుగుతాయన్నారు. ఈ పద్ధతి ద్వారా తల్లిదండ్రుల నుండి విద్యార్థుల నుండి సానుకూల స్పందన కూడా లభిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యారంగంలో మార్పులకు దారి తీసేలా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జయంతిని విజయవంతం చేద్దాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను విజయవంతం చేద్దామని వైకాపా నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి సూచించారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద జయంతి విజయవంతం పై ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై చర్చించారు. ఈ నెల 8వ తేదీన దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను హిందూపురం పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 8వ తేదీ ఉదయం పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని పరిగి బస్టాండ్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జయంతి కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము



గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసి అండ్ పీఎన్డిటి యాక్ట్ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం) కు సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏ ఆడపిల్ల కూడా పుట్టకముందే చనిపోకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన పది సూత్రాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, గంజాయి, డ్రగ్స్ నివారణ ఎంతో ముఖ్యమైనవని, లింగ నిర్ధారణ నేరమన్నారు. పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ, న్యాయశాఖ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, లింగ నిర్ధారణ గురించి సమాచారం అందించాలన్నారు. "ఆడపిల్లలను రక్షిద్దాం, బాలికల అభివృద్ధికి తోడ్పడుదాం.." అనే పోస్టర్లను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, కలెక్టరేట్ డిస్ ప్లే బోర్డులో వచ్చేలా చూడాలన్నారు. కర్ణాటకలోని బళ్లారిలో లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్ల వివరాలు ఇవ్వాలని, డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి ఇంటెలిజెంట్ వింగ్ నివేదిక అందించాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా.దుర్గేష్, సిఐ బాషా, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రాంనగర్, మారుతీనగర్ అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మిస్తాం

## "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఎంపీ అంబికాతో కలిసి పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము



త్వరలో నగరంలో రాంనగర్, మారుతీనగర్ అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఎమ్మెల్యే పర్యటించి, ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తొలి ఏడాదిలోనే కీలకమైన హామీలన్నీ నెరవేర్చామన్నారు. "పాఠశాల ప్రారంభం రోజే తల్లికి వందనం ఇచ్చాం. మెగా డీఎస్సీ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు వంటివి చేశాం. తొలి ఏడాదిలోనే రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులు, రూ.8.50లక్షల ఉద్యోగాలు ఇచ్చాం" అని ప్రజలకు వివరించారు. అలాగే పీ4 కార్యక్రమంలో దగ్గుపాటి ఫౌండేషన్ తరుపున 25 కుటుంబాలను దత్తత తీసుకున్నామన్నారు . సీఎం చంద్రబాబు ఆలోచనకు అనుగుణంగా తన కుమార్తె అశ్రిత ముందుకొచ్చారని తెలిపారు. ఇక అనంతపురం నగరంలోని రాంనగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ ఇబ్బందులను తొలగిస్తామనిఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారు.

**రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చాం : ఎంపీ అంబికా**

రాష్ట్రంలో టిడిపి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా ఈ ప్రభుత్వ పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చామన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల నుంచి మద్దతు ఉందన్నారు.

# గోపిందే వరపల్లెలో పోలీసులు కార్డెన్ సర్చ్...హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

## ప్రశాంతంగా జీవనం కొనసాగించండి. సిఐ, ఎస్సైల సూచన.

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని గోపిదేవరపల్లిలో శనివారం హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ జరిగింది. ఈ సందర్భంగా పలువురు అనుమానితుల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. గతంలో కర్ణాటక మద్యం అమ్మిన వారి ఇళ్ళను పరిశోధించారు. గడ్డివాములను కూడా ఆ మూలగ్రంగా వెతికారు. ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో వారు పలు విషయాలపై చర్చించారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమకు తెలపాలన్నారు. ఎవరి వల్లైనా సమస్యలు వస్తున్నట్లయితే తమకు ఫోన్ ద్వారా తెలియచేయాలని సూచించారు. రౌడీ షీటర్లు పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్ప వన్నారు. గ్రామంలో అనుమానితులు సంచరిస్తే వెంటనే తమకు విషయాన్ని తెలపాలని పోలీసులు సూచించారు. కర్ణాటక నుండి అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలను వేధిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలను చేయరాదని తల్లిదండ్రులకు హెచ్చరించారు. సమస్యలు ఏవి ఉన్నా గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలందరూ ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని హితవు పలికారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన రెండు రోజుల ధర్నా కార్యక్రమం

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్.డిపో కార్యదర్శి జే. ముస్తఫా

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు తాము పెద్ద ఎత్తున పోరాడుతామని ముఖ్య అతిథి రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి సి.నబి రసూల్,డిపో కార్యదర్శి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా రెండవ రోజుతో ధర్నా కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం వారు మాట్లాడుతూ, న్యాయమైన మా డిమాండ్ పరిష్కరించేంత వరకు మా పోరాటాలు ఆపమని ఇటు యాజమాన్యం కు అటు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గల వ్యక్తి వీటిని యాజమాన్యం అటు ప్రభుత్వము తక్షణమే పరిష్కరించాలన్న డిమాండ్ తో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన డిమాండ్లలో పదోన్నతులను వెంటనే అమలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సొంతముగా కొనుగోలు చేసి ఆర్టీసీ నే వాటిని అమలుపరచాలని తెలిపారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని, అదేవిధంగా బస్సుల నిర్వహణ కొరకు డిపో ప్రైవేట్ ఆపరేటర్లకు లీజుకు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. డబుల్ డ్యూటీ చేస్తున్న ఉద్యోగులకు డిడి అమౌంటు వెంటనే పెంచాలని,ఈహెచ్ ద్వారా వైద్య సౌకర్యాలు పాత పద్ధతుల్లోనే వైద్య సౌకర్యాలు అందించాలని, సర్కులర్ నెంబర్ పిడి 1/2019 అమలు చేయుటకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసి అమలు జరిగేలా చూడాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న మూవింగ్ యావరేజ్ చెల్లించాలని,కాలం చెల్లిన బస్సులకు బ్రేక్ డౌన్ కు గ్యారేజీ సిబ్బందిని బాధ్యులను చేసి అక్రమంగా పనిష్మెంట్ ఇస్తున్న విధానాన్ని వెంటనే అరికట్టాలని తెలిపారు. 12వ పిఆర్సి కమిషన్ ను నియమించి ఎన్నిక ముందు ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ ప్రకటించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 18 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనియెడల దశలవారీగా మా పోరాటాలను తెలుపుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ జాయింట్ కార్యదర్శి నరసింహులు, డిపో అధ్యక్షులు తిరుమలేష్ ,ఏ డి సి మూర్తి, సిస్టం సూపర్వైజర్ బల్ల సుధాకర్ , అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో రాజీమార్గం ఎంతో ఉత్తమం

## -మెగా లోక్ అదాలత్ లో 128 కేసులు పరిష్కారం

## -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేసుల పరిష్కారంలో రాజీమార్గం కక్షిదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక న్యాయస్థాన సముదాయంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిజితోపాటు, సీనియర్ సివిల్ జడ్జి డి.వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక మెజిస్ట్రేట్ రమణయ్య నేతృత్వంలో మూడు బెంచ్ లను ఏర్పాటు చేసి 128 వివిధ రకాల కేసులను పరిష్కరించారు. ఇందులో భాగంగా జరిగిన సమావేశంలో అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలకు ఆర్థిక వెసులుబాటు ఉంటుందన్నారు. కక్షిదారులు చిన్నపాటి తగాదాలకు, సమస్యలకు కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బును వృధా చేసుకోకుండా సామరస్యంగా చర్చించుకుని సమస్యను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు సైతం రాజీమార్గం పై కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా నాలుగు మరణం కేసులు పరిష్కరించి బాధితులకు రూ.19 లక్షలు ఇప్పించగా 5 చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించి రూ.23, 80,000/- బాధితులకు అందజేశారు. అదేవిధంగా ఐపిసి, ప్రమాద బీమా, సివిల్ కేసులు, ప్రీలిటిగేషన్ కేసులు మొత్తం 128 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. దీనికి తోడు అక్రమ మద్యం రవాణాదారుల నుండి ప్రభుత్వానికి రూ.3,57,700ల అపరాధ రుసుం జమ చేయించారు. ఐసిఐసిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కు హాజరైన వారందరికీ భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీలు ఇందాద్, నగేష్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు సుదర్శన్, సంతోషి కుమారి, రవిచంద్ర, రమేష్, మురళి, కళావతి లతోపాటు ఆయా బ్యాంకుల మేనేజర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మవరం యువకుడి మరణంపై మంత్రి బీజేపీ నేతల స్పందన

## బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతితో అండగా నిలుస్తున్న బీజేపీ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గంలోని ఓబులనాయనపల్లి గ్రామానికి చెందిన అభిరామ్ అనే యువకుడు ఇటీవల తన మిత్రులతో కలిసి విజయవాడ కనకదుర్గ అమ్మవారి దర్శనానికి వెళ్లిన సందర్భంలో కృష్ణా నదిలో స్నానం చేస్తుండగా జారిపడి దురదృష్టవశాత్తూ మృతిచెందాడు. ఈ విషాద వార్త తెలియగానే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణంగా స్పందించారు. అంతర్భాగంగా ఆయన తన వ్యక్తిగత సిబ్బందైన పవన్ కుమార్, సృజన్ కుమార్, విజయవాడ బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీలను సంఘటన స్థలానికి పంపి అవసరమైన సహాయ చర్యలు చేపట్టేలా చేశారు. మంత్రి స్వయంగా అభిరామ్ తల్లిదండ్రులతో ఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పారు. అలాగే ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని ధర్మవరంకు తరలించే ఏర్పాట్లు కూడా చేశారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఓబులనాయనపల్లి గ్రామానికి వెళ్లి, అభిరామ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు స్పష్టం చేశారు. అభిరామ్ మృతిపై తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ప్రభుత్వం,పార్టీ తరపున వచ్చే రోజులలో సంక్షేమ కార్యక్రమాల ద్వారా తగిన సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యాశాఖలో వింత నిర్ణయాలు మానుకోవాలి

## మెగా పిటిఎంలో విట్ నెస్ అధికారి నియామకం సరికాదు

## -ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు వింత నిర్ణయాలు మానుకోవాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి హితవు పలికారు.శనివారం కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులతో బోధన తప్ప ఎటువంటి కార్యక్రమాలు చేయించబోమని చెప్పి,మెగా పిటిఎం మరియు శిక్షణల పేరుతో బోధనాకార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ఎంతవరకు సబబో ఆలోచించాలన్నారు.మెగా పిటిఎం కార్యక్రమంలో విద్యాశాఖకు సంబంధంలేని ఒకరిని విట్ నెస్ అధికారిగా నియమించుకోమనడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే ఉపాధ్యాయులపై నమ్మకం లేక ఇలా సాక్షులుగా వేరే డిపార్ట్ మెంట్ వారిని నియిమించడం సరియైన పద్ధతి కాదన్నారు.అదేవిధంగా కమిటీల పేరుతో,ఆహ్వానాల పేరుతో,డాక్యుమెంటేషన్ పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడం కాదా అని ప్రశ్నించారు. చివరకు పాఠశాలలలోని విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన ఐచ్ఛికశెలవుల విషయంలో కూడా గందరగోళాన్ని సృష్టించడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.పిల్లలకు లేకుండా కేవలం టీచర్లు మాత్రమే ఐచ్ఛికశెలవులు వాడుకోమనడం విచిత్రంగా ఉందన్నారు. అంటే పిల్లలు పండుగలు చేసుకోకూడదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.అంతేకాక ప్రధానంగా డిఎలు, మధ్యంతరభృతి,పీఆర్సీల విషయంలో ఉద్దేశ్యపూర్వకంగానే తీవ్ర జాప్యం చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. వెంటనే పన్నెండవ పీఆర్సీ ప్రకటించి,30శాతం మధ్యంతరభృతి ప్రకటించాలాన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయుల విషయంలో ఇదే వైఖరిని కొనసాగిస్తే ఊహించని ఉద్యమాలు చేపట్టక తప్పదన్నారు

# ఘనంగా సుంకుల పరమేశ్వరి దేవి 16వ వార్షికోత్సవ వేడుకలు

## భక్తులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో సుంకులమ్మపేటలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ సుంకుల పరమేశ్వరి దేవి 16వ వార్షికోత్సవ వేడుక లను పురస్కరించుకొని శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము న నుండి అమ్మవారికి కుంకుమార్చన, పుష్పాభిషే కం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని మహిళలు తెల్లవారుజామునే అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాయ, కర్పూ రాలు సమర్పించారు. అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ అమ్మవారు నెలకొల్పి 16 సంవత్సరాలు కావడంతో ఈ వార్షికోత్సవ వేడుకలను ప్రతి ఏడాది మాధురి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. చుట్టుప క్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవడం జరిగిందన్నారు. మరి కొంతమంది అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజా దర్బార్ లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని, ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆయన నివాసంలోప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యల ను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చర వాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ పెంచడం, ఉచిత గ్యాస్ అందించడం, రైతులకు 90% తో డ్రిప్పు పరికరాలు ఇవ్వడం జరిగిందన్నా రు. తొందర్లో ఉచిత బస్సు ప్రయాణం , నిరుద్యోగ భృతి, ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పనులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.

# నిత్యాన్నదాన పథకానికి విరాళం - ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, చక్రాయపేట




రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి భక్తులు విరాళాలు అందజేసినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. వేంపల్లి పట్టణానికి చెందిన గ్రామీణ బ్యాంకు విశ్రాంత ఉద్యోగి వేమ. వెంకటరమణ , నారాయణమ్మ దంపతులు 50,116 రూపాయలు విరాళము ఇచ్చినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి , సూపరింటెండెంట్ సుభాష్ పాల్గొన్నారు.

# అనాధల పట్ల శ్రద్ధ వహించాలి- సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



సమాజంలోని నిరాశ్రయులైన అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అన్నారు. శనివారం వైఎస్ఆర్సీపి కార్యకర్త కసిరెడ్డి ఇంద్రసేనా రెడ్డి జయంతి సందర్భంగా స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధవృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పుల్లయ్యతోట నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తమ మధ్య కసిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లేనప్పటికి, తన జ్ఞాపకార్థాలు ఎల్లప్పుటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మాజీ రాష్ట్రనేత రాచినేని వేణుగోపాల్, జిల్లా నేత కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, వాసుదేవ రెడ్డి, బ్రాహ్మ, భూషణ్, దివాకర్ రెడ్డి, యోగ, గౌతమ్, రామక్రిష్ణ రెడ్డి, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో శ్రీ సౌమ్యనాథస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజా భూమి ఒంటిమిట్ట:







అన్నమయ్య జిల్లా నందలూరుశ్రీ సౌమ్యనాథస్వామి వారి ఆలయంలో జూలై 5 నుండి 13వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నాడు ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో పలు కైంకర్యాలు నిర్వహించనున్నారు. ఉదయం 10.30 - 11.00 గం.ల వరకు సింహలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 05 గం.లకు ఊంజల్ సేవ, రాత్రి 07.00 గం.లకు యాళివాహనం, చతుస్థానార్చనము జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహనసేవలలో స్వామివారు విహరిస్తారు.ఆలయ చరిత్ర : శ్రీ సౌమ్యనాథ స్వామివారి ఆలయ నిర్మాణానికి 11వ శతాబ్దంలో చోళవంశరాజు కుళోత్తుంగ చోళుడు శ్రీకారం చుట్టినట్లు చరిత్ర చెబుతోంది. చోళ, పాండ్య, కాకతీయ, విజయనగర రాజులచే 17వ శతాబ్దం వరకు ఆలయం నిర్మాణం కొనసాగి, మట్టిరాజుల కాలంలో ఆలయం ప్రసిద్ధి చెందింది. 12వ శతాబ్దంలో కాకతీయ ప్రతాపరుద్రుడు రాజగోపురం కట్టించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ప్రసిద్ధ వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుల జన్మస్థలమైన తాళ్ళపాక గ్రామం నందలూరుకు దగ్గరలో ఉన్నందున అన్నమాచార్యుల వారు శ్రీవారిని దర్శించి స్వామివారిపై కీర్తనలు రచించినట్లు ప్రతీతి. ఈ ఆలయంలో ఎటువంటి దీపం లేకున్నా స్వామివారు ఉదయం నుండి సాయంకాలం వరకు దేదీప్యమానముగా వెలుగొందే విధముగా ఆలయమును నిర్మించడం ఒక అద్భుతం. సంవత్సరంలో ఏదో ఒకరోజు సూర్యకిరణాలు స్వామి వారి పాదాలపై ప్రసరించే విధముగా శిల్పులు నిర్మించారు. ఆరు పల్లకి సేవ రాత్రి హంస వాహనంపై స్వామివారి దర్శనం 7 ఉదయం పల్లకి సేవ రాత్రి సింహ వాహనం 8 రాత్రి హనుమంత వాహనం 9 ఉదయం శేష వాహనం రాత్రి గరుడ వాహనం 10 సూర్యప్రభ వాహనం ఉదయం రాత్రికి చంద్ర ప్రభావా వాహనం 11 ఆర్జిత కళ్యాణోత్సవం రాత్రి గజవాహనం 12 ఉదయం రథోత్సవం రాత్రి 13 చక్రస్నానం రాత్రి ధ్వజారోహణం ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ అన్నమాచార్య ప్రాజెక్టు రాష్ట్ర సాహిత్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక భక్తి గీతం సాంసుదియ కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ శ్రీ హనుమంతయ్య టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయడమే కూటమి లక్ష్యం

## బ్యానర్లు చించితే 307 కేసులా

## కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డ వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు డివి శశికాంత్ రెడ్డి

ప్రజా భూమి తొండూరు:



కూటమి ప్రభుత్వంలో కూటమి నాయకులు వైకాపా నాయకులను కార్యకర్తలను బెదిరించే విధంగా, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తోరణాలు తొలగిస్తే 307 కేసులు పెట్టడం ఏమిటని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశి కాంత్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమానికి సంబంధించి కూటమి నాయకులు పులివెందుల రింగ్ రోడ్ లో ఉన్న వైయస్సార్ బొమ్మలకు దండాలు తోరణాలు తలచిన వివాదంలో వైకాపా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో వైకాపా నాయకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడం జరిగిందన్నారు. ఈ విషయంలో పులివెందుల పోలీసులకు హైకోర్టులో చుక్క ఎదురయింది చుక్కెదురైందన్నారు. కాలం ఎల్లకాలం ఒకేలా ఉండదన్నారు. పార్టీలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. అధికారులు మాత్రం అందరికీ న్యాయం చేసే విధంగా వ్యవహరించాలన్నారు. ఎవరో కొంతమంది వ్యక్తులు చెప్తే 307 కేసు పెట్టడం దారుణం అన్నారు. ఇంకా రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రజలకు మంచి చేయాలి తప్ప ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం

## - రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి (బుజ్జి) లు తెలిపారు. పట్టణంలోని చింతలమడుగుపల్లె లోని 8వ సచివాలయంలో బదిలీపై వెళ్తున్న ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శి నంద్యాల కొండయ్య , డిజిటల్ అసిస్టెంట్ మల్లేష్ నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట కిరణ్ , అగ్రికల్చర్ అసిస్టెంట్ బేబి, ఏఎన్ఎమ్ అంజనమ్మ , మహిళా పోలీస్ మాధవిలత లను వారు శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులు బదిలీ పై ఎక్కడికి వెళ్లినా, ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలకు సేవలందిస్తూ వారి మన్ననలను పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపియూ డబ్ల్యూజె మండల ఉపాధ్యక్షులు ఓ. రాజశేఖరరెడ్డి, హరికుమార్ రెడ్డి, సురేష్ , రామాంజనేయులు, సింగారెడ్డి చిన్న ఓబుళ రెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధుల పేరిట కొత్త వ్యవస్థకు శ్రీకారం

## తెలుగుదేశం పార్టీలో అందరికీ సమ న్యాయం ఉంటుందని

## ఒకరు పెద్ద ఒకరు చిన్న కాదు

## రాజంపేట నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ చిట్టిబాబు

ప్రజా భూమి ఒంటిమిట్ట:





టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో కుటుంబ సాధికార సారధుల పేరట కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టిందని రాజంపేట నియోజకవర్గం రెగ్యులర్ అబ్జర్వర్ చిట్టిబాబు అన్నారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట మయూర గార్డెన్స్ నందు శనివారం ఒంటిమిట్ట తెలుగు తమ్ముళ్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అందరికీ సమన్యాయం ఉంటుందని, ఒకరు పెద్ద ఒకరు చిన్న కాదని అన్నారు. సమన్వయంగా వ్యవహరించి సమావేశాన్ని విజయవంతం చేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి 25 కుటుంబాలకు ఈ సాధికార సారధులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఇకపై పార్టీలో ఉన్న సెక్షన్ ఇన్చార్జి అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తారని తెలిపారు. సాధికార సారదులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామని అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించాలన్నారు. ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారధులు పని చేస్తారని అన్నారు. పార్టీలో ఉన్న సెక్షను ఇన్చార్జులు అందరినీ కుటుంబ సాధికార సారదులుగా పిలుస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకే ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. 25 వేల ఓట్లకు ఓ క్లస్టర్ గా తీసుకుంటామని, 5వేల ఓట్లకు ఒక యూనిట్ గా నిర్ణయిస్తామని తెలిపారు. 50 నుంచి 100 ఓట్ల కోసం ఓ కుటుంబ సాధికార సారధిగా నియమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఒంటిమిట్ట మండలంలోని టిడిపి నేతలు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి కేసీసీలో ప్రాధాన్యత లభించడం జరుగుతుందని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు అన్నారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్ల అడిగిన ప్రశ్నలకు అబ్జర్వర్ చిట్టిబాబు కూలంకుషంగా ప్రతి విషయాన్ని వివరించారు. సమావేశానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, మండల అబ్జర్వర్ ఈశ్వరప్ప, టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి యూనిటీ ఇన్చార్జ్ కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, క్లాస్ వన్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి, బొడ్డే రమణ ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి రితిష్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజా భూమి పోరుమామిళ్ల



కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బద్వేల్ బద్వేల్ తెలుగుదేశం పార్టి ఇన్చార్జి రితిష్ రెడ్డి శనివారం రంగసముద్రం పంచాయతీ కమ్మవారిపల్లెలో సంవత్సరములో అమలు చేసిన సంక్షేమపథకాలను ఇంటికి తిరిగి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అమ్మ ఒడి ప్రజల్లో సూపర్ సక్సెస్ అయిందని అన్నారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేస్తామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రభుత్వం అమలు చేస్తామన్నారు. మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల గుంతలు పడిన రోడ్ల ను అన్నిటిని కూటమి ప్రభుత్వం వస్తానే వాటిని ప్యాచ్ వర్క్ లేసి బాగు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జా రోశన్న, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్నరాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ కల్వకురి రమణ, మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, కృష్ణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కల్వకురి రమేష్, బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సుబ్బారావు, టిడిపి నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తా బాల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తారవి ప్రకాష్ రెడ్డి అన్నగారైన చిత్తా బాల్ రెడ్డి ఇటీవల గుండెకు సంబంధించి స్టంట్ వేయించుకొని విశ్రాంతి తీసుకుంటు న్నారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పోరుమామిళ్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సీఎం భాష, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు చాపాటి నారాయణరెడ్డి, సిద్ధమూర్తి రాజారెడ్డి, ఎంపీటీసీ ఇషాక్, వార్డు మెంబర్ తులసి సురేష్ ,యూత్ లీడర్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం డిపో ఎదుట రెండవ రోజు ధర్నా.

ప్రజాభూమి మార్కాపురం



ఏపీ పిటీడీ( ఆర్టీసీ ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్కాపురం డిపో ఎదుట యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన రావు అధ్యక్షతన "రెండవ రోజు ధర్నా కార్యక్రమం" జరిగినది. ఈ ధర్నాను ఉద్దేశించి జోనల్ సహాయ కార్యదర్శి వి ఎస్ శాస్త్రి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరికీ గత ఆరేళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి, ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని, ఎలక్ట్రికల్ బస్సులనుఆర్టీసీ ఏ సొంతంగా కొనుగోలు చేయాలని, ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ కొరకు దీపోవాలని ప్రైవేట్ ఆపరేటర్లకు లీజ్ కు ఇచ్చే విధానాన్ని విరమించుకోవాలని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలని ఆర్టీసీ యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి తెలియజేసినారు. జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐ ఆర్ వెంటనే ప్రకటించాలని, 12 వ కమిషన్ వెంటనే నియమించాలనిఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు సంబంధించిన సర్క్యులర్ నెంబర్ :01/2019 యధావిధిగా అమలు జరిగేలా స్పష్టమైన ఆదేశాలు వెంటనే ఇవ్వాలని, ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆప్కాస్ లో చేర్చాలని కోరినారు. పై డ్రైవర్లను వేధించడం మానుకోవాలని, చాలా కాలం నుండి ఒకే సీటులో డిస్పాచ్ మెకానిక్ ను మరియు కె ఎం పి ఎల్మెకానిక్ ను కొనసాగించడం కరెక్టు కాదని వెంటనే డిపో మేనేజర్ చొరవ తీసుకొని వారిని వెంటనే మార్చాలని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో , జిల్లా ప్రచార కార్యదర్శి శేఖర్ నాయుడు, డిపో కార్యదర్శి నాని, ఎడిసి నాగేశ్వరరావు, లాబాను, వై ఆర్ ప్రసాద్,. సిహెచ్ వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, జాకీర్ హుస్సేన్, శంకరయ్య, గోవిందరెడ్డి, పిఎస్నాయక్, డ్రైవర్ వలి, గ్యారేజీ అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మోహన్ రావు, కోశాధికారి ఆంజనేయులు, మాజీ గ్యారేజీ కార్యదర్శి ఫ్రాన్సిస్ ల తో పాటుగా అత్యధిక మంది పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో పుట్టినరోజు జరుపుకున్న. వెన్న రితిక్ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పనిచేస్తున్న వెన్న రఘురాం రెడ్డి నాగమణి దంపతుల కుమారుడైన వెన్న రితిక్ రెడ్డి రెండో బర్త్ డే సందర్భంగా ఈరోజు స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి వికలాంగులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. వికలాంగుల మధ్య ఇలాంటి బర్డే చేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## అరుదైన గుర్తింపు పొందిన డాక్టర్ కప్పగంతులను అభినందించిన శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, పరిశోధనల పర్యవేక్షణగా శ్రీ సాధన డిగ్రీ కళాశాల నందు ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కప్పగంతుల మధుసూదన శర్మ ఆసియా ఖండస్థాయి ప్రశంసనీయ వ్యక్తుల జాబితాలో ఆసియన్ అడ్మిరబుల్ అచివర్స్ 2025 స్థానం సంపాదించుకున్న సందర్భంగా శనివారం మార్కాపురం బ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో అభినందిస్తూ శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్యుల చిత్రపటాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మధుసూదన శర్మ చేసిన కృషిని పరిశీలించిన రుత్విజులు, వేద పండితులు వెనుకబడిన పశ్చిమ ప్రకాశం నుండి విద్య సామాజిక సాంస్కృతిక రంగాలలో పనిచేస్తూ ఖండాంతర గుర్తింపు సాధించడం గర్వకారణం అని ప్రశంసించారు. కొత్త ఢిల్లీకి చెందిన రిఫెస్మెంటు ఇంటర్నేషనల్ అనే పరిశోధన సంస్థ రవి భూషణ్ సంపాదకత్వంలో 1980 నుండి సర్వే చేస్తూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి చొప్పున ఆసియా ఖండ స్థాయిలో వివిధ రంగాల వ్యక్తుల కృషిని గుర్తిస్తూ బయోగ్రాఫికల్ పుస్తకాలు ప్రచురిస్తున్నది. ఇదే సంస్థ తమ మూడవ ప్రచురణలో 40 సంవత్సరాల క్రితం గుడ్లూరులో గ్రంథ పాలకునిగా పనిచేసే సమయంలో మధుసూదన్ తండ్రి వేణుగోపాల కృష్ణమూర్తిని గుర్తించగా అదే పరిశోధన సంస్థ సంపాదకులు ఇప్పుడు కప్పగంతుల మధుసూదన్ ను గుర్తించడం ఒక ఆసక్తికరమైన సంఘటనగా బ్రాహ్మణ రుత్విజ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య బ్రాహ్మణ అర్చక పురోహిత రిత్విక సంఘం సభ్యులు పోచం బోట్ల శివకుమార్ శర్మ, శ్రీపతి అప్పనాచార్యులు, బాచి మంచి భరద్వాజ్ శర్మ, వెలుదండ సుబ్రహ్మణ్యం, కాకర్ల ప్రసాద్, ఓరుగంటి శివశర్మ, నరసింహ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పండ్ల మొక్కల పంపిణీని సద్వినియోగం చేసుకోండి

### మార్కపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి.

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం పర్యావరణ పరిరక్షణ తో భాగంగా స్వచ్ఛంద సంస్థ ద్వారో 4.5 లక్షల మొక్కులు పయణీ జరగనున్నదని, వాటి ద్వారా రైతులందరూ లబ్ది పోందాలని స్థానిక ఎమ్మెలే పేర్కొన్నారు. ప్రాతీయ నేడు రాయవరం గ్రామం లో అసిస్టలి కార్యాలయంలో జరిగిన స్థానిక వాటదారుల సంప్రదింపుల సమావేషం లో బిఎఫ్ అసిస్ట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ జె. రంగారావు మాట్లాడుతూ పండ్ల మొక్కల పెంపకం లొభదాయకమని నాలుగు సంవత్సరాలు పోషిస్తే, 40 సం॥ అవి మనకు ఫలాట అందిస్తుంటాయని పేర్కొన్నారు. వార్త వరహ ప్రాజెక్ట్ సౌత్ మేనేజర్డాక్టర్ ఎం ఎస్ ఎన్మూర్తి మాట్లాడుతూ, ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశము మరియు లక్షలు వివరించారు. పండ్ల తోడీల పెంపకం ద్వారా రైతుల కు సుస్టర్ ఆస్థిని నెలకోల్పటంతో పాడు, వాతావరణం సమతుల్వా నికి తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట అసో యేట్ డైరక్టర్ మూర్తి గ డీడీలులు టి. రామారావ్, రవి. వార్త ప్రతినిధి కిరణ్ కుమార్ కందుల, స్థానిక జడ్పీటీసీ నోరు బాపనారెడ్డి ఏఎంసిచైర్మన్ మాల పాటి వెంకటరెడ్డి మార్కొపురం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు, మార్కపురం అసిస్ట సిబ్బంది, 26 గ్రామాలు, 4 మండలాల నుండి 230 మంది పాల్గొన్నారు.

## గూగూడులో కొనసాగుతున్న డ్రోన్ల నిఘా

ప్రజాభూమి, అనంతపురము



జిల్లాతో పాటు రాష్ట్రంలోని పేరెన్నిక గన్న నార్పల మండలం గూగూడులో భక్తులకు అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా ఉండేలా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు భద్రతా చర్యలు తీసుకుంటున్న పోలీసుయంత్రాంగం డ్రోన్లతో నిఘా కొనసాగిస్తోంది. శనివారం గూగూడులోని కుళ్లాయిస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల పరిసరాలలో డ్రోన్లు ఎగురవేసి భక్తుల తాకిడిని పర్యవేక్షించారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్, నేరాల నియంత్రణల కోసం డ్రోన్ ల ద్వారా ప్రత్యేక నిఘా వేశారు.

## వైభవంగా మహాపూర్ణాహుతి: శ్రీ రమ్యానంద భారతి స్వామికి పుష్పాభిషేకం

ప్రజాభూమి, రామచంద్రపురం





రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట వద్ద వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ముగియడంతో శనివారం 108 విశిష్ట ద్రవ్యములతో మహా పూర్ణాహుతి. మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా నిర్వహించారు. శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ముగియడంతో శనివారం 108 విశిష్ట ద్రవ్యములతో మహాపూర్ణాహుతి నిర్వహించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మాతాజీ వారి శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో శనివారం ఆలయ ప్రాంగణంలో 108 రకాల విశిష్ట సుగంధ ద్రవ్యములతో మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆనంతరం పూజ్య శ్రీ మాతాజీ వారికి 500 కిలోల వివిధ రకాల పుష్పాలతో పుష్పాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

## బిక్షగాళ్ల పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి.

### కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి,తిరుపతి



నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బిక్షగాళ్ల పరివర్తన కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్మైల్ ప్రాజెక్ట్ లో భాగంగా స్థానిక ముత్యాలరెడ్డి పల్లి వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిక్షగాళ్ల పునరావాస కేంద్రాన్ని శనివారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. అక్కడ ఉన్న వారితో ఎక్కడి నుండి వచ్చారు, పునరావాస కేంద్రంలో వసతులు ఎలా ఉన్నాయి అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో బిక్షగాళ్లు లేకుండా వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ఈ పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. నగరంలో ఎక్కడైనా బిక్షగాళ్లు ఉంటే ఈ కేంద్రంకు తీసుకు రావచ్చని తెలిపారు. వీరికి ఈ కేంద్రంలో అన్ని వసతులు కల్పించి వారికి ఇష్టమైన వృత్తిలో శిక్షణ ఇస్తామని అన్నారు. అనంతరం వారు తిరిగి బిక్షాటన చేయకుండా వారి కాళ్ళ మీద వారు నిలబడేలా శిక్షణ ఇచ్చి పంపుతామని అన్నారు. నగరంలో ఎక్కడైనా బిక్షగాళ్లు ఉంటే వారిని ముత్యాలరెడ్డి పల్లి లోని పునరావాస కేంద్రానికి తీసుకురావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. అనంతరం ముత్యాలరెడ్డి పల్లి వద్ద గల పార్కును పరిశీలించారు. పార్కులో పాడైన వ్యాయామ, ఆట వస్తువులను మరమ్మత్తులు చేయించి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

## చంద్రగిరిలో అరాచక పాలన సాగుతోంది..! జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాభూమి, చంద్రగిరి



చంద్రగిరిలో అరాచక పాలన సాగుతోందనడానికి వరుసగా జరుగుతున్న దాడులే నిదర్శనం.. చంద్రగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నాయకుడు (చెవిరెడ్డి, ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి) లేరని క్యాడర్పై దాడులు చేస్తారా..? మీరు దాడి చేస్తే భయపడి మీకు లొంగిపోతారని ఎలా అనుకుంటున్నారు... ఇక్కడ వున్నది పిరికిపందలు కాదు.. జగన్మోహన్రెడ్డి సైనికులు.. మా క్యాడర్ను కాపాడుకోవడానికి మేమంతా వున్నాం.. అవసరమైతే జగన్మోహన్రెడ్డి చంద్రగిరికి వస్తారు.. రేపు మా పార్టీ అధికారంలోకి వచ్చాక చెవిరెడ్డి చేతుల్లో నుంచి మిమ్మల్ని ఎవ్వరు కాపాడలేరు.. ఇప్పుడు దాడి చేసిన వారెవ్వరినీ వదిలే ప్రసక్తి ఉండదు.. పల్లెల్లో ప్రశాంతమైన రాజకీయాలు చేసుకోవాలే తప్ప దాడులు చేసుకునే పరిస్థితి రాకూడదు.. చంద్రగిరి చరిత్రలో ఇప్పటి వరకు అలాంటి సంస్కృతి లేదు.. ఇప్పుడే వస్తోంది.. దీనిని ఆరంభంలోనే అడ్డుకోవాలి.. దానికి పోలీసులు సహకరించకుంటే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది..' అంటూ వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్రెడ్డి వెల్లడించారు.

చంద్రగిరి మండలం నరశింగాపురం వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు ప్రవీణ్కుమార్పై టీడీపీ గూండాలు దాడి చేసి తల పగలగొట్టడాన్ని ఆయన ఖండించారు. శనివారం ప్రవీణ్కుమార్ ఇంటికి చెవిరెడ్డి హర్షిత్రెడ్డితో కలసి వచ్చిన ఆయన టీడీపీ గూండాల చేతిలో తీవ్రంగా గాయపడిన ప్రవీణ్కు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందన్నారు. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను అక్రమ కేసుల్లో ఇరికించి ఆయన వెంట నడిచే క్యాడర్ను భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. ఆ తరువాత చెవిరెడ్డి హర్షిత్రెడ్డి ప్రవీన్కుమార్తో పాటు వారి కుటుంబీకులకు అండగా నిలబడతామని ధైర్యం చెప్పారు.

## రాజీమార్గమే రాజ మార్గం జాతీయా లోక్ అదాలతో 265 కేసులు పరిష్కారం

### సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



రాజీమార్గమే రాజమార్గమనిజాతీయ లోక్ పదాలతో 265 కేసులు పరిష్కరించడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఇంచార్జ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి నందిని, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి మురళి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ లోక్ పదాలతో ఇచ్చిన తీర్పు తుది తీర్పు అవుతుందని వారు తెలిపారు. అంతేకాకుండా కొన్ని కేసులను రాజీ చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి జాతీయా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పోలీసులు, కచ్చిదారులు, న్యాయవాదులు సద్వినియోగం చేసుకున్నప్పుడే విజయవంతం అవుతుందని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం డబ్బు రూ. 7,83,440 (బ్యాంకు, జరిమానా,ఎక్సైజ్, ఎన్ ఐ యాక్ట్) కోర్టుకు రావడం జరిగింది అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు 02, క్రిమినల్ కేసుల 92, ఎక్సైజ్ కేసులు 29, ఎన్ ఐ యాక్ట్ 12 కేసులు, పి ఎల్ సి కేసులు 9, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లోని కేసులు 121 మొత్తం వెరసి 265 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేసిన న్యాయవాదులకు కోర్టు పరిధిలోని వివిధ మండలాల పోలీసులకు, కక్షిదారులకు ,జడ్జీలు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కరీం, కార్యదర్శి డిఎల్ఎన్ మూర్తి, కోశాధికారి అబ్దుల్, సీనియర్ ,జూనియర్,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు


ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని,మోదీ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతికటించాలని ఏపీ చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు.ఈ సందర్భంగాపట్టణంలో స్థానిక ఎన్జీవోమ్ నందు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులు పిలుపునిచ్చారు. మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ ఎజెండాను మరింత నిర్దాక్షిణ్యంగా అమలు జరుపుతున్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి నాలుగు కార్మిక కోడ్ అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు.తద్వారా కార్మిక ఉద్యమం పోరాడి అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను రద్దు చేయాలని భావించడం జరిగిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని సుప్రీంకోర్టు తీర్పుని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శ క అన్నిటిని భూస్థాపితం చేయాలని సంకల్పించారు అని తెలిపారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలనుకున్నారు.ఈ నాలుగు లేబర్ కోర్టుల అమలు ప్రాథమిక హక్కుల సవాలుగా మారుతున్నది అని తెలిపారు.కార్మిక కోడ్ లను అమలుకు వస్తే ఎనిమిది గంటల పని దినం,కనీస వేతనాలు సామాజిక భద్రత సంఘం పెట్టుకున్న హక్కులు సంఘాల రిజిస్ట్రేషన్లు సంఘాల గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,పట్టణ సహాయ కార్యదర్శి రమణ, శ్రీనివాసులు,చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు మీటర్ రీడర్స్ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్,దస్తగిరి, ఎలక్ట్రానిక్ ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరాజులు, లక్ష్మీనారాయణ, తాజ్, ఆంజనేయులు, సుబ్బు, రామకృష్ణ, చిన్న, జనార్ధన్, సురేంద్ర, మహిళా సమైక్య లలితమ్మ, లింగమ్మ,ఈరమ్మ, సకల రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం రోటరీ క్లబ్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కడపకు చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది.ఈ శిబిరం లో సుమారు 50 మంది కంటి పరీక్ష చేయించుకున్నారు. ఇందులో 20 మందికి చస్ర చికిత్సలు అవసరమైనట్లు వైద్యులు నిర్ధారించారు. రోగులకు కడప పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఉచిత రవాణా సౌకర్యం, భోజన వసతి కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కళ్యాణ్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, నేత్ర వైద్యాధికారి సుబ్బారావు, డాక్టర్ ఆదినారాయణ, సభ్యులు అరుణ్ కుమార్, శివయ్య, ఓబులకొండయ్య, నాగన్న, పవిత్ర, గిరిధర్ పాల్గొన్నారు. కాగా ప్రతినెల మొదటి శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677